THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 241 | హైద్రాబాదు మంగళవారం 14 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

ప్రస్తుత స్థితిలో అమెరికాకు పట్టుకున్న అసలు చింత

న్యూయార్క్, సెప్టెం 18: పెషావర్‌లోఉన్న పాకిస్తానీ విమానాశ్రయం తమకు ఇకముందు ఉపయోగ పడకుండా పోతుందేమోనని అమెరికా ప్రస్తుతం పెద్ద విచారం పట్టుకుందనీ, ప్రస్తుతము ఇండియా-పాకిస్థాన్ల మధ్య జరుగుతున్న పోరాటంలో అమెరికాకు ఇదేముఖ్యమైన చింతగా ఉంటనీ అమెరికా పత్రిక "న్యూస్ వీక్" వెల్లడించింది. పెషావర్ విమానాశ్రయం అమెరికా గూఢచారి విమానాల స్థావరం. రష్యా, ఎర్రచైనా రేడియో వార్తలను, ఇంకా ఆదేశాలకు సంబంధించిన కార్యకలాపాలను గమనిస్తుండటానికి అక్కడి స్థావరంగా వుంటున్నదని ఈపత్రిక వివరించింది.

నేటినుండి కఠినముగా నిషేధాజ్ఞలు

నగరములో 190 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబర్ 18

జాగత్తావర్యగా హైదరాబాదు నగరంలో అవాంఛనీయ వ్యక్తులను మొత్తం 190 మందిని ఇప్పటికి నిర్బంధంలోకి తీసుకున్నారు. అనుమానాస్పదులైన వారిని నిర్బంధించడంలో తోడ్పడాల్సిందిగా ప్రభుత్వం పేరోక విజ్ఞప్తి ప్రకటనచేసింది. నగరములో 14వ తేదీ ఉదయం 8 నుండి వారము దినాలపాటు కఠినముగా నిషేధాజ్ఞల్ని అమలుపరుస్తూ, పోలీస్ కమీషనర్ ప్రకటించారు.

ఇండో-పాక్‌యుద్ధంప్రజ్వలింపజేస్తున్న దేశాలకురష్యాహెచ్చరిక

టర్కీ, ఇరాన్ల వైఖరికి అరబ్ రాజ్యాలకటకట

ఉధాంట్ ప్రయత్నాలు విఫలిస్తే నాసర్ తన ప్రతినిధుల్ని పంపిస్తాడట

కైరో, సెప్టెం 18

అలీనరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి ఉధాంటు ప్రయత్నాలు ఫలించని పక్షములో ఢిల్లీ, కరాచీలకు రాజీసంప్రదింపులకై ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఇరువురు సీనియర్ ఉపాధ్యక్షుల్ని పంపనలచెడుతున్నట్లు తెలుస్తున్నది, ఉధాంట్ కృషిని ఐక్య అరబ్ రిపబ్లిక్ బలపరుస్తున్నందున వలనే నాసర్ తానుగా ప్రత్యేకించి ఎట్టి ప్రయత్నాలకు పూనుకోలేదని కైరోలోని పి.టి.ఐ. విలేఖరి ప్రాస్తున్నాడు.

అరబ్ రాజ్యాలు ఇండియా-పాకిస్తాన్‌లు రెంటికీ సుహృద్భావంతోశాంతి సాధనకు తోడ్పడాలేగాని ఏదో ఒక దేశంపక్షంవహించితే వివాదం హెచ్చుతుందేగాని పరిష్కారం కాదని భావిస్తున్నాయి. ఇండో-పాకిస్తాన్ వివాదంలో సెంటోకూటమి తోడ్పాన్ని, పాకిస్తాన్‌కు టర్కీ, ఇరాన్‌లు సహాయం ఇవ్వడంవలనే అరబ్ రాజకీయ వర్గాలు విమర్శిస్తున్నాయి. టర్కీ, ఇరాన్‌లు పంపే ఆయుధాలు సెంటో ఆయుధాలనీ ఈఆయుధాల సరఫరాకు వాడబడే ఇరాన్-పాకిస్తాన్ ట్రంక్ రోడ్ కూడా సెంటోడబ్బుతో నిర్మాణమయిందేనని ఇస్లాం మతదృష్టితో పాకిస్తాన్‌కు టర్కీ, ఇరాన్‌లు సహాయం చేయకోవడం అరబ్ రాజ్యాలకు అంతగా నచ్చలేదని అరబ్ వర్గాలు తెలియజేస్తున్నాయి.

అమెరికాలో నీగ్రోల కోసం రిఫరెండం జరిపిస్తారా?

అలాగే కాశ్మీరులో ప్లెబిసైటు అవాస్తవికమని సింహళ వారపత్రిక విమర్శ

కొలంబో, సెప్టెంబరు 18

అమెరికాలో నీగ్రోలకు ఒక ప్రత్యేక స్వయంప్రత్తా రాష్ట్రము కోసం రెఫరెండం జరపడము ఎంత అవాస్తవిక విషయమో కాశ్మీరులో ప్లెబిసైటు జరపడం కూడా అంతే అవాస్తవిక మయినదని ఇక్కడి "టెలిగ్రాఫ్" అనే అతివాద వారపత్రిక తనఇటీవలి సంచికలో అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

పాక్ దుండగులు మూకఉన్మాదిగా అంతర్జాతీయ సరిహద్దును యుద్ధవిరమణ రేఖను అతిక్రమించి పూర్వ నిర్ణయాలను హద్దులను మీరినందువల్ల కాశ్మీర్ భారతదేశములో అవిభాజ్య భాగమయినందువల్ల భారత ప్రభుత్వం ఇకముందు తాను కూడా యుద్ధవిరమణరేఖను పాటించనని న్యాయపూర్వకముగా వాదించడానికి హక్కుఉందని కూడా ఆ పత్రిక తెలిపింది.

హిందూమహా సముద్రములో చైనా నౌకా స్థావరం

నిర్మిస్తున్న సూచనలు లేవని శ్రీ చ్యవన్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

హిందూ మహాసముద్రి ప్రాంతములో ఇండోనీషియా సహాయ సహకారాలతో చైనా ఒక నౌకాదళ స్థావరాన్ని నిర్మిస్తూఉందనే సమాచారం గూఢచారి శాఖనుండి గాని ఇతర భారత విదేశాంగ వర్గాల నుండి కాని ఏదీ అందలేదని నేడు లోకసభలో శ్రీ శాస్త్రికు సమాధానమిస్తూ రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ చెప్పారు.

బొంబాయిలో 161 మంది పాక్ పౌరుల అరెస్టు

బొంబాయి, సెప్టెం 18

గతరాత్రి బొంబాయిలో 58 పాకిస్థానీ పౌరులను అరెస్టుచేశారు. ఈ అరెస్టులతో ఇప్పటికి మొత్తముఅరెస్టు అయిన వ్యక్తుల సంఖ్య 161.

సంఘ వ్యతిరేకచర్యలకు పాల్పడ్డారనే నేరంపై పోలీసులు 1,100 మందిని అరెస్టుచేశారు. అతర్వాత 177 మందిని దేశరక్షణ చట్టంకింద నగరములో నిర్బంధించారు.

అస్సాంలో వందమంది నిర్బంధం

అస్సాంలోని వివిధప్రాంతాలలో గతకొన్ని రోజులలో దేశద్రోహ తత్వంగల పాల్పడ్డారనే నేరంపై కాదాపు వంద మందివ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. గతవారం పశ్చిమగారో జిల్లాలో ఒక మాజీ యమ్. ఎల్. ఎ కూడా నిర్బంధించినట్టు తెలుస్తున్నది.

ఒక రాష్ట్ర రాజధానిలోనే దాదాపు మందిని అరెస్టుచేసి జైలుకు పంపించారు.

రాష్ట్రంలో పాక్ గూఢచారులు విద్రోహులు కొండజాతిక్రిస్తవ శిబిరాలలో తిరుగుతూ అందరి కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని, వారికార్య కలాపాలపై దృష్టియడానికి ఈ అరెస్టులు కొనసాగుతున్నాయని ప్రభుత్వం తెలిపింది.

హోట్మల్‌లో గూఢచారుల అరెస్టు

పాకిస్తానీ గూఢచారులన్న అనుమానంపై ముగ్గురు పాకిస్తానీయులను అధికారులు అదుపులోనికి తీసికొన్నారు.

వారావంతెన వద్ద అనుమానాస్పద పరిస్థితుల్లో సంచరిస్తున్నఒకరిని కూడా పోలీసులు అదుపులోనికితీసికొన్నారు.

జిల్లాలో పాకిస్తాన్ అనుకూల ప్రచారం చేస్తున్నందుకు ఇంతవరకూ ఎనిమిదిమందిని దేశరక్షణచట్టంకింద డిటెయిన్ చేశారు.

విన్న బొంబాయిలో దేశరక్షణ నిబంధనకింద నలుగురు వ్యక్తులను అరెస్టుచేశారు. వీరిలోని ఒకరిఇంట్లో ఒకరివాల్వరు, కొన్నితూటాలు దొరికాయి.

టాంకులసమరంలో 2వప్రపంచ యుద్ధాన్ని జ్ఞప్తికితెస్తున్న పోరాటం

లాహోర్-సియాల్‌కోట రంగాల్లో భారత సేనల అప్రతిహతప్రగతి

అపజయాలఅజీర్తితో పాకిస్తాన్ విమానాల అగ్నిపమనం

న్యూఢిల్లీ, సెప్టెం 18

లాహోర్-సియాల్ కోట్ యుద్ధరంగాలలో రెండు రోజులక్రితం భారతపాకిస్తాన్-సేనల మధ్యసాగిన తీవ్రయుద్ధంలో రెండో ప్రపంచ యుద్ధసంఘటనల్ని జ్ఞప్తికితేగల స్థాయిలోటాంకుల సమరం సాగినట్లు వెల్లడైంది. నేడుమాత్రం లాహోర్-సియాల్ కోట్ రంగాల్లో పోరాటం స్తంభించింది. అయినా భారతసేనలు టిట్వాల్ విభాగంలోని యుద్ధ విరమణ రేఖమీదుగా ఎదురు దాడిని కొనసాగిస్తూ పాక్ సైనికుల గుండెలలోనే నిదించి ఎప్పటికప్పుడు భారతజాతి జగజేతలను చవిచూపిస్తున్నాయి.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని కిషన్‌గంగా నదికి తీరానికి ఉత్తరాన ఉన్న మొత్తం ప్రాంతాన్ని మన దళాలు వశంచేసుకున్నాయి. ముజఫరాబాద్-కెల్ రోడ్డును భారతసైనికులు స్వాధీనము చేసుకొని పాక్ దుండగుల ఆట కట్టించారు.

టిత్వాల్ రంగంలో ముందంజ

గత శనివారంనాడే మన దళాలు టిత్వాల్ విభాగంలోని కిషన్‌గంగా నదికి ఉత్తర దిశగా అప్రతిహతంగా పురోగమిస్తూ కిషన్‌గంగా నదిపైఉన్న మీర్‌పూర్ వంతెనను ధ్వంసంచేశాయి. ఇప్పుడు మీర్‌పూర్ ప్రాంతం అంతా మన వశం చేసుకుంటూ మన దళాలు నదికి తూర్పుదిశగా సాగిపోతున్నాయి

సియాల్కోట రంగంలో

లాహోర్-సియాల్‌కోట రంగాలలో భారతదళాలు కొత్తస్థావరాలపై విజయం సాధించాయి.

సియాల్కోట రంగంలో భారతదళాలు విజయోత్సాహంతోముందుకు కదం తొక్కుతూ మరో రెండు శత్రు స్థావరాలను చేజిక్కించుకున్నాయి. వాల్టు టాంకులు, హెవీ టాంకులు నష్టపరిచాయి. వాయు విభాగంలో శత్రువులు చావు దెబ్బతిని వెనక్కు వెళ్ళిపోయి మన దళాలపై శతఘ్ని కాల్పులు జరుపుతున్నారు.

చాంబ్-జౌరియన్ విభాగంలో మన దళాలు పాక్ దళాలతో ముఖాముఖి పోరాడుతూ ఎదురుదెబ్బ తిస్తున్నాయి. సెప్టెం 12 వ మరో మూడు శత్రు టాంకులను మన జవానులు ధ్వంసం చేశారు.

కసూర్ రంగంలో శత్రువస్థావరాలు

లాహోర్ రంగంలోని కసూర్ ప్రాంతంలో కొనసాగుతున్న పోరాటములో మన పదాతిదళాలకు మన విమాన బలం సహాయం అందిస్తున్నది. పైనుండి మన విమానాలు దాడిచేస్తూ పాకిస్తాన్ టాంకులను తునాతునకలుచేశాయి. మరోదాడిలో మనవిమానాలు పాకిస్తానీ కాల్బలస్థావరాలను బంకర్‌లను నేలమట్టం చేశాయి.

పాక్ విమానాలు కొన్ని పారాప్రాంతాలపై 500 పౌండ్లు వెయ్యి పౌండ్లు బాంబులను వేశాయని వార్తలు వచ్చాయి.

బొంబాయిపై శత్రువిమానాలు

పంజాబ్, రాజస్థాన్‌లలోకిపాక్‌విమానాలు చొచ్చుకొనివచ్చి బాంబులు విసిరాయి. జోధ్‌పూర్, అమృత్‌సర్, సంగ్రూర్, జలంధర్, గురుదాస్‌పూర్ పఠాన్‌కోట్ శ్రీనగర్ ఇంకాఅన్నిచిల్లా ప్రాంతాలపై విమానాలు బాంబులు కురిశాయి. కాని నేడు బాంబులు నగరంపైన పాక్ బాంబర్ విమానాలు కనపడగానే మనవిమాన విధ్వంక శతఘ్నులు వెంటనే కాల్పులు ప్రారంభించి ఆ విమానాల్ని తిరుగు ముఖము పట్టించాయి. బొంబాయిపై ఆ విమానాలు బాంబులు వేశాయనే వార్త మానా మేమీలేదు.

పాకిస్తాన్‌తో సాగుతున్న ఈపోరాటములో ప్రముఖ పారిశ్రామిక నగరం, పౌరాదళ స్థావరం కీలక ప్రదేశమయిన బొంబాయిపైవిమానదాడులు జరుపడానికి పాకిస్తాన్ విఫల యత్నం చేయడం ఇదే మొదటి సారి. ఈ దాడులు జరుగకోయే ముందు హెచ్చరికగా నగరములో సైరన్‌లు మోగుతున్నప్పుడు వేలకొద్ది బొంబాయి నగరవాసులు తమ కార్యాలయాల నుండి ఇంటి ముఖం పడుతున్నారు. శత్రువిమానాల రాకను ప్రజలు ఏమాత్రం తొణకకుండా ధైర్యముతో నిలబడి గమనించారు, ఆ తరువాత 44 నిమిషాలు గడిచిపోయాక అల్ క్లియర్ యివ్వబడింది.

శత్రువిమానాలు బొంబాయి ఆకాశములో కనపడగానే పూనాలో కూడా సైరన్‌లు హెచ్చరికగా మోగి తరువాత 5 నిమిషాలకు అల్ క్లియర్ యిచ్చారు.

శ్రీనగరు, జమ్ములపై దాడి

నేటి మధ్యాహ్నం జమ్మూ నగరంలోని పారాప్రాంతాలపై 4 పాక్ బాంబరు విమానాలు బాంబులు వేసిన ఫలితముగా ఒక స్త్రీ, ఇద్దరు పిల్లలతో పాటు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. శ్రీనగర్‌పై ఈ సాయంత్రము 6-8 లకు బాంబులు పడ్డాయి.

జోధ్‌పూరుపై దాడి

గతరాత్రి మూడుసార్లు ఈ ఉదయంకూడా మరోసారి తిరిగి ఈరాత్రి రెండు సార్లు పాక్ విమానాలు జోధ్‌పూర్‌పై దాడిచేసి దాదాపు 40 బాంబులు వదిలాయి. ఇవన్నీ చెరుమదురుగావడిపోయాయి. రాజస్థాన్‌లో తీవ్రమైన దాడి యిదే ప్రథమం.

అమృత్‌సరుపైదాడి

గత సాయంత్రం అమృత్‌సర్‌పై పాక్‌విమానాల దాడిలో ఒక వ్యక్తి మరణించాడు. 18 మందికి గాయాలు తగిలాయి. 15 ఇండ్లు దెబ్బతిన్నాయి. సమీప గ్రామములో 88 పశువులు చనిపోయాయి. ఈ ఉదయం కూడా మళ్ళీదాడి ప్రయత్నం సాగగా శత్రువిమానాల్ని మన శతఘ్నులు తరిమికొట్టాయి.

నరుపూరు తహసీలుపై దాడి

కొండప్రాంతమయిన కాంగ్రా జిల్లాలోని నరుపూర్ తహసీలుకు చెందిన రెండుగ్రామాలపై పాక్‌విమానాలు నిన్నటిఉదయం 11 బాంబులు వదిలాయి. కొన్నిఇళ్ళు బాగా దెబ్బతిన్నా ప్రాణనష్టం ఏమీ జరగలేదు. గత మధ్యరాత్రి పఠాన్ కోట్ ప్రాంతంపై నాలుగుసార్లు దాడులు జరిగాయి. యిక్కడే పాకిస్తాన్ విమానాలు వెయ్యి 500 పౌండుల బాంబులను ప్రయోగించాయి.

గురుదాస్‌పూర్ ప్రేమను సమీపాన పడుతున్న ఒకగుడ్సు రైలుపై శత్రువిమానాలు బాంబులు వేయగానే మూడు వ్యాగన్‌లు మండిపోయాయి. రైలుదారికికూడా స్వల్ప నష్టం జరిగింది. ఇక్కడ ఒక విమానం కూల్చబడింది. మరో 2 విమానాలు దెబ్బతిని పారిపోయాయి. గాజా రోడ్ మీద కూడా నేడు బాంబులు వేయబడ్డాయని ఈరాత్రి వార్తవేరింది.

పలురాజ్యాలురంగంలోకిదిగలాగ బడవలసివస్తుందని ప్రకటన

పోరు విరమించాలని మరోసారి విజ్ఞప్తి: కోరితే మధ్యవర్తిత్వానికి సంసిద్ధత

మాస్కో, సెప్టెం 18

ఉభయ పక్షాల్లో రోషావేశాల్ని హెచ్చింపజేసే ప్రకటనలు చేస్తూ; విధానాలను పాటిస్తూ ఇండియా-పాకిస్థాన్ల మధ్య యుద్ధాన్ని ప్రజ్వలింపజేస్తున్న రాజ్యాలకు రష్యా నేడొక హెచ్చరిక చేస్తూ ఈ ప్రకటనలు విధానాలవల్ల తీవ్ర పరిణామాలకు ఆ రాజ్యాలు బాధ్యతవహించాల్సి వస్తుందని పేర్కొన్నది. అగ్నిలో ఆజ్యంపోసే హక్కు ఏదేశానికీలేదని రష్యా నేడొక ప్రకటన చేసింది. ఈయుద్ధం విస్తరిస్తే అనేక కొత్తసమస్యలేర్పడి పరిష్కారసాధ్యంకాని దశరావచ్చునని కూడా రష్యా హెచ్చరించింది.

భారత-పాకిస్తాన్ దేశాలపరిహద్దుల్లో శాంతికి విఘాతం లభించాలని రష్యా తన ప్రకటనలో నేడు ఆశించింది. ఉభయ దేశాలమధ్య యుద్ధంవలన లాభం పొందజూసే కొన్నిదేశాలు ఈ యుద్ధాన్ని ప్రజ్వలింపజేస్తున్నాయని రష్యా పేర్కొన్నది. ఈ పద్ధతిలోనే వ్యవహరాలు కొనసాగితే ఒకటికాదు ఒకటిగా అనేక దేశాలు ఈ వివాదంలోకి దిగలాగ బడతాయనీ అది ప్రమాదభరిత పరిణామాలకు దారితీస్తుందని రష్యా తన ప్రకటనలో తెలిపింది. ఈ వివాద పరిష్కార బాధ్యత ముఖ్యముగా భారత-పాకిస్తాన్‌లదే అయినా పరిస్థితులు రూపొందుతున్న తీరుచూస్తే ఇతర దేశాల మీద కూడా బాధ్యతఉందేట్లు తోస్తున్నదని రష్యా అన్నది. ప్రమాదాన్ని గుర్తించి ప్రతిదేశం బాధ్యతను, విగతాన్ని చూచి ఈ రక్తపాతాన్ని నిరోధించాలని అభిలోషించింది. ఈయుద్ధాన్ని ప్రజ్వలింపజేస్తున్నవారినియావత్ ప్రపంచము హెచ్చరించాలని రష్యా తెలిపింది.

ఇండియా-పాకిస్తాన్‌లు హేతువుకు కట్టుబడి ఆలోచించి యుద్ధాన్ని విరమించాల్సిందిగా నేడు రష్యా మరోసారి సూచించింది. యుద్ధ పరిణామాల పట్ల రష్యా తీవ్ర ఆందోళనచెందుతున్నట్లు ఈ విజ్ఞప్తిలో ఉంది. కోరితే మధ్యవర్తిత్వానికి తాను సిద్ధమేనని చెబుతూ రష్యా యుద్ధవిరమణ సాధనకు కృషి చేయాల్సిందిగా అన్ని రాజ్యాలనూ కూడా కోరింది.

కోసిగిన్-గ్రోమికో చర్చలు

నేడు భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికోను కలిసి దేశపటాల పటాయంతో ఇండో-పాక్ యుద్ధరంగపు తాజా పరిస్థితుల్ని వివరించారు. ఆ దేశపటాల్ని ఆయన గ్రోమికో పరిశీలనకు ఇచ్చారు. చైనా భూభాగాన్ని భారత దేశం ఆక్రమిస్తున్నట్లు చైనా తాజాగా చేసిన ఆక్షేపణను భారత ప్రభుత్వం పంపిన జవాబు వివరాలను గూడా శ్రీ కౌల్ గ్రోమికోకు తెలియజేశారు

ఢిల్లీ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18: సమితి ఉన్నత కార్యదర్శి ఉధాంటు ఈవేళ భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగుతో రెండుగంటలు చర్చించారు. రేపుకూడా ఉధాంటు ఢిల్లీ చర్చలు కొనసాగుతాయి.

ఉధాంటు రేపు రెండవ పర్యాయం ప్రధాని శ్రీ శాస్త్రితో మాట్లాడుతారు. సెప్టెంబరు 16 వ తేదీలు దేశ ఉధాంటు మాస్కోమీదుగా న్యూయార్కు వెళ్ళుతారు. ఆయన తేదీలు దేశలోగా భారత ప్రభుత్వ నిర్బంధాలిస్తారు యమఅయనకళగాంతే ఇదు ఉపయోగిస్తారు.

ఈవేళ ఉధాంటు తన చర్చలను కాశ్మీర్ పరిస్థితిని గురించిన సాంకేతిక యుద్ధ వ్యవహారాలపై జనరల్ నిమ్మోతో సమాలోచనలతో ప్రారంభించారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణతో ఆయన విందారగించారు. ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్, ప్రధాని శాస్త్రి, మంత్రులు శ్రీయుతులు నందా, టి.టి.కె, ఇందిరాగాంధి వై.బి. చ్యవన్, స్వర్ణసింగ్ కూడా విందులో పాల్గొన్నారు. ఈ రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని శ్రీ శాస్త్రి ఉధాంటు గౌరవార్థం విందు కాలించారు.

ప్రజలు పొదుపును పాటించి రక్షణ కృషికి తోడ్పడాలి

హైదరాబాదు, సెప్టెం 18

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో ఉత్పత్తిని హెచ్చించడం మత సామరస్య పరిపోషణ ప్రజా ఐక్యత ధరలను అదుపులో వుంచడం చాలా అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇక్కడ తెలిపారు.

ప్రజా రక్షణ కమిటీ సమావేశంలో పసంగిస్తూ వీరు అధిక లాభాల ఆర్జించ ప్రయత్నించేవారు మత సామరస్యాన్ని భంగంచేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్య తీసుకొనగలదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో నిరూములతోసహా ప్రజలు ప్రభుత్వ భూములను వ్యవసాయోత్పత్తిని హెచ్చించడానికై వాడాలన్న సూచనను తాము పరిశీస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు పొదుపుగా వ్యవహరించాలని ప్రభుత్వం గూడా తన వ్యయాన్ని తగ్గించుటకు పొదుపుకు ప్రయత్నించగలదన్నారు. విందులు టీ పార్టీలను ప్రభుత్వం ఆదుపదని తెలిపారు.

వ్యాపార వర్గాలు కృత్రిమణతతో మెలుగరాదని ప్రభుత్వం తమపై చర్యతీసుకునే పరిస్థితుల సృష్టించరాదని కోరారు. పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనడానికి ప్రభుత్వానికి తోడ్పడ ప్రజలు అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నారు. ప్రజలు రక్షణవిధికి లేక పైనిక సంక్షేమనిధికి ఉదారంగా విరాళాలు ఇస్తున్నారు ముఖ్యమంత్రి.

దేశరక్షణకు ఆగాఖాన్ ఇస్మాయిలియాల తోడ్పాటు

పాంజిం, సెప్టెంబరు 18

ఆగాఖాన్ ఇస్మాయిలియా పంథానికి చెందినవారు ఇచ్చటికి 22 మైళ్ళ దూరములో ఉన్న మార్గోవాలో సమావేశమై పాకిస్తానీ దురాక్రమణను ఎదిరించుటకు తాము ప్రభుత్వానికి తోడ్పడతామని దీక్షపూనారు.

గోవా విద్యామంత్రి వి.యస్. కమాలీ సభకు అధ్యక్షతవహించారు.

అబ్దుల్ జబ్బారుభాయిమసానీ, లేగం దవాద్ భాయిశర్మార్ కర్లు పసగించారు

ప్రకటన

ప్రేక్షకులకు గమనిక

మా ప్రేక్షకుల సౌకర్యార్థం దీపక్ మరియు నటరాజ్‌లలోగల ఆటల వేళలు దిగువ ప్రకారం గలవు.

దీపక్ మహల్ - హైద్రాబాద్
రోజు 3 ఆటలు: 10-30, 2-30, 6-30

నటరాజ్ - సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 1-00, 4-30, 8-00

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

మనుషులు మమతలు

—నవయుగ

భారత్ సాగిస్తున్న పోరాటం విజయవంతంగాముగుస్తుంది

సంపూర్ణ సహాయాన్ని సానుభూతిని ప్రకటిస్తూ భూటాన్ రాజు సందేశం

గాంగ్‌టక్, సెప్టెం 18

పాకిస్తానీ దురాక్రమణ నెదుర్కొంటూ భారతదేశం కానిస్తున్న పోరాటంలో పూర్తి సహాయంగా నిలువడానికి సంసిద్ధతను తెలుపుతూ భూటానురాజు జిగ్మీదోర్జీ వాంగ్‌చాక్ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి వ్రాశారు.

మీరు న్యాయమయిన అత్యముతో పోరాడుతున్నారు. ఈ జాతీయ క్లిష్ట సమయంలో మీకు భూటాన్ ప్రజల పూర్తి సానుభూతి మూర్తి సహాయం ఉంటాయి అని శ్రీ జిగ్మీదోర్జీ ఒక సందేశములో నేడు పేర్కొన్నారు. భారత నగరాల మీద భారత భూభాగము మీద పాకిస్తానీ దురాక్రమణ వార్తలని తామాందోళన చెందామని పాకిస్తాన్‌తో పోరాడుటతప్ప ఇప్పుడు మరోమార్గం లేదనీ కూడా జిగ్మీదోర్జీ అన్నారు.

సత్యం జయిస్తుంది. మీ పోరాటం విజయవంతంగాముగుస్తుంది, మామండి అతిండే సర్వ సహాయాన్ని అందజేయగలం అని భూటాన్ రాజు తెలియజేశారు.

అసత్య వార్తలకు నేపాలు విస్మయం

ఖట్మండూ, సెప్టెం 18

నేపాలీ పైనికులను భారత-పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొనవద్దని నేపాలు ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరిందని కొన్ని రేడియో స్టేషనులు ప్రసారం చేసిన వార్తలు ప్రభుత్వ వర్గాలు ఆశ్చర్యాన్ని ప్రకటించినట్లు నేషనల్ న్యూస్ ఏజన్సీ ఒక వార్తను ప్రసారం చేసింది.

గ్రుడ్డివేటుగా పాక్ విమాన దాడులు

గతపన్నెండు రోజులుగా పాకిస్తాన్ భారతీయ రక్షణదళాలతో జరిపిన పోరులో ఒకటి వెంట ఒకటిగా ఘోర పరాజయాలుపొంది నిస్పృహా జనితమైన రోషంతో నేడు భారత నగరాలమీద గ్రుడ్డి వేటుగా విమానదాడులు సాగించింది.

నేడు భారత దేశములోని ముఖ్య పట్టణాలపై తన పైమానిక బలాన్ని మూకుమ్మడిగాతరలించింది పాకిస్తాన్ నుండి పంజాబ్ రాజస్థాన్ ముఖ్య నగరాలపై పాక్ విమానాలు ఒకత్యమంటూ లేకుండా ఎగురుతూనే వున్నాయి. జలంధర్, జోధ్‌పూర్ (రాజస్థాన్) ప్రాంతాలపై ఈ విమానాలు విచ్చలవిడిగా బాంబులు ప్రయోగించాయి.

పాక్‌విమానాలు కొన్ని పారాప్రాంతాలపై 500 పౌండ్లు వెయ్యి పౌండ్లు బాంబులను వేశాయని వార్తలు వచ్చాయి.

బొంబాయిపై శత్రువిమానాలు

పంజాబ్, రాజస్థాన్‌లలోకిపాక్‌విమానాలు చొచ్చుకొనివచ్చి బాంబులు విసిరాయి. జోధ్‌పూర్, అమృత్‌సర్, సంగ్రూర్, జలంధర్, గురుదాస్‌పూర్ పఠాన్‌కోట్ శ్రీనగర్ ఇంకాఅన్నిచిల్లా ప్రాంతాలపై విమానాలు బాంబులు కురిశాయి. కాని నేడు బాంబులు నగరంపైన పాక్ బాంబర్ విమానాలు కనపడగానే మనవిమాన విధ్వంక శతఘ్నులు వెంటనే కాల్పులు ప్రారంభించి ఆ విమానాల్ని తిరుగు ముఖము పట్టించాయి. బొంబాయిపై ఆ విమానాలు బాంబులు వేశాయనే వార్త మానా మేమీలేదు.

పాకిస్తాన్‌తో సాగుతున్న ఈపోరాటములో ప్రముఖ పారిశ్రామిక నగరం, పౌరాదళ స్థావరం కీలక ప్రదేశమయిన బొంబాయిపైవిమానదాడులు జరుపడానికి పాకిస్తాన్ విఫల యత్నం చేయడం ఇదే మొదటి సారి. ఈ దాడులు జరుగకోయే ముందు హెచ్చరికగా నగరములో సైరన్‌లు మోగుతున్నప్పుడు వేలకొద్ది బొంబాయి నగరవాసులు తమ కార్యాలయాల నుండి ఇంటి ముఖం పడుతున్నారు. శత్రువిమానాల రాకను ప్రజలు ఏమాత్రం తొణకకుండా ధైర్యముతో నిలబడి గమనించారు, ఆ తరువాత 44 నిమిషాలు గడిచిపోయాక అల్ క్లియర్ యివ్వబడింది.

శత్రువిమానాలు బొంబాయి ఆకాశములో కనపడగానే పూనాలో కూడా సైరన్‌లు హెచ్చరికగా మోగి తరువాత 5 నిమిషాలకు అల్ క్లియర్ యిచ్చారు.

శ్రీనగరు, జమ్ములపై దాడి

నేటి మధ్యాహ్నం జమ్మూ నగరంలోని పారాప్రాంతాలపై 4 పాక్ బాంబరు విమానాలు బాంబులు వేసిన ఫలితముగా ఒక స్త్రీ, ఇద్దరు పిల్లలతో పాటు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. శ్రీనగర్‌పై ఈ సాయంత్రము 6-8 లకు బాంబులు పడ్డాయి.

జోధ్‌పూరుపై దాడి

గతరాత్రి మూడుసార్లు ఈ ఉదయంకూడా మరోసారి తిరిగి ఈరాత్రి రెండు సార్లు పాక్ విమానాలు జోధ్‌పూర్‌పై దాడిచేసి దాదాపు 40 బాంబులు వదిలాయి. ఇవన్నీ చెరుమదురుగావడిపోయాయి. రాజస్థాన్‌లో తీవ్రమైన దాడ యిదే ప్రథమం.

అమృత్‌సరుపైదాడి

గత సాయంత్రం అమృత్‌సర్‌పై పాక్‌విమానాల దాడిలో ఒక వ్యక్తి మరణించాడు. 18 మందికి గాయాలు తగిలాయి. 15 ఇండ్లు దెబ్బతిన్నాయి. సమీప గ్రామములో 88 పశువులు చనిపోయాయి. ఈ ఉదయం కూడా మళ్ళీదాడి ప్రయత్నం సాగగా శత్రువిమానాల్ని మన శతఘ్నులు తరిమికొట్టాయి.

నరుపూరు తహసీలుపై దాడి

కొండప్రాంతమయిన కాంగ్రా జిల్లాలోని నరుపూర్ తహసీలుకు చెందిన రెండుగ్రామాలపై పాక్‌విమానాలు నిన్నటిఉదయం 11 బాంబులు వదిలాయి. కొన్నిఇళ్ళు బాగా దెబ్బతిన్నా ప్రాణనష్టం ఏమీ జరగలేదు. గత మధ్యరాత్రి పఠాన్ కోట్ ప్రాంతంపై నాలుగుసార్లు దాడులు జరిగాయి. యిక్కడే పాకిస్తాన్ విమానాలు వెయ్యి 500 పౌండుల బాంబులను ప్రయోగించాయి.

గురుదాస్‌పూర్ ప్రేమను సమీపాన పడుతున్న ఒకగుడ్సు రైలుపై శత్రువిమానాలు బాంబులు వేయగానే మూడు వ్యాగన్‌లు మండిపోయాయి. రైలుదారికికూడా స్వల్ప నష్టం జరిగింది. ఇక్కడ ఒక విమానం కూల్చబడింది. మరో 2 విమానాలు దెబ్బతిని పారిపోయాయి. గాజా రోడ్ మీద కూడా నేడు బాంబులు వేయబడ్డాయని ఈరాత్రి వార్తవేరింది.

మూడు లక్షలమంది విద్యార్థుల సంసిద్ధత

దేశాన్ని విజయపథంలో నడుపడానికి సహాయపడేందుకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఈనెలపు పోరాటములో దేశాన్ని విజయపథాన నడిపించడానికి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి తీసుకొంటున్న చర్యలన్నింటినీ పూర్తిగా బలపరుస్తూ భారత ప్రభుత్వముపట్ల తమ భక్తి విధేయతలను ప్రకటిస్తూ, మన్నా సుకు చెందిన మూడు లక్షల మంది విద్యార్థులు తమ ముఖ్యమంత్రి ద్వారా, ప్రధాన మంత్రికి ఒక సందేశము పంపారు.

శ్రీ లాల్ బహదూర్ భారతజాతి చిహ్నమనీ, దేశములోని అందరినీ ఒక్క త్రాటిమీదకు తెచ్చిన వారనీ ప్రశంసిస్తూ, విశేష వ్యయ ప్రయాసలకులోనై సముపార్జించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని పాక్ దురాక్రమణ నుంచి రక్షించడానికి మన రక్షణ దళాలు అద్భుతముగాపోరాడుతున్నందుకు అభినందనలు తెలియ చేస్తున్నామనీ ఆ సందేశములో పేర్కొన్నారు.

లోగడి తరాలవారి శౌర్య పరాక్రమాలతో కూడిన సంప్రదాయాలనూ తాము నిలబెడతామనీ, మాతృదేశ రక్షణకు ఎట్టి త్యాగాలకైనా సిద్ధముగా ఉన్నామనీ వారు ఆ సందేశములో తెలియ చేశారు.

ప్రధాన మంత్రి ఆ సందేశానికి సమాధానము పంపుతూ "మీ సందేశాన్ని చూచి నేనెంతో ఆనందించాను. ఇది మీ ఉత్తమ దేశభక్తికీ, జాతీయ ధర్మ నిర్వహణ దీక్షకూ, నిదర్శనము. మిమ్ములను చూచి నేను గర్వపడుతున్నాను. యుద్ధ రంగములో, భారత యువజనులు మాతృదేశ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేస్తున్నారు. ఈ సందర్భములో మనమందరము అనేక త్యాగాలకూ, కష్టాలకూ సిద్ధపడాలి."

.....

సౌరశక్తితో నడిచే బోటు నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

పూర్తిగా సూర్యరశ్మితో పని చేసే బోటును (నావను) అమెరికాలో విజయవంతంగా పని చేయించి చూచారు. ఇటీవల ఫీనిక్స్ (అరిజోనా)లో జరిగిన సౌరశక్తి సమావేశంలో తొలిసారిగా దీన్ని ప్రదర్శించారు.

ఇది తేలికైనది. హైయాటియస్ సమూనాది. ఇతర రకాల వాటికి కూడా దీని సూత్రాన్ని వర్తింప చేయవచ్చు. దీని డెక్‌మీద సౌర విద్యుద్ఘటాలు పెద్ద పానల్ ఉంటుంది.

ఈ విద్యుద్ఘటాలు సూర్య రశ్మిని విద్యుచ్ఛక్తిగా మారుతాయి. దీన్ని నేరుగా మోటారు వినియోగించుకుంటుంది. లేదా దీనివల్ల బ్యాటరీలు చార్జి అవుతాయి. ఆ బ్యాటరీల నుంచి మోటారుకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

విద్యుచ్ఛక్తి సరఫరా స్థిరీకరణకు బ్యాటరీలు అవసరం. బోటుకు సూర్యరశ్మి తగలనప్పుడు బోటు నడవాలంటే ఇది అవసరం.

అధిక విద్యుచ్ఛక్తికోసం బోటు పైన మరొక పానల్ ఉంచుకోవచ్చు. ఇది కవుంలాగా ఉంటుంది. ఇందువల్ల శక్తిమంతమైన మోటార్లను బోటులో అమర్చవచ్చు. వార్తా ప్రసారాల పరికరాలు, విద్యుచ్ఛక్తి పరికరాలు పని చేయటానికి ఇది ఉపయోగపడుతుంది.

జాన్ హోక్ అనే ఒక అమెరికన్ సూరిబామ్ (దద్దిగయానా)లో అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యు. ఎస్. ఎ. ఐ. డి)లో పని చేస్తుండగా ఈ బోటు ఇంజను కనిపెట్టారు. ప్రస్తుతం ఈయన అలెగ్జాండ్రియా (వర్జీనియా)లో అట్లాంటిక్ రీసర్చి కార్పొరేషన్ అనే ఒక ప్రయివేటు సంస్థలో పని చేస్తున్నారు.

మామూలు ఇంధనం కొరతగా ఉండి సూర్యరశ్మి సమృద్ధిగా ఉండే సూరిబామ్ వంటి వర్ధమాన దేశాల కోసం ఈయన దీన్ని కనిపెట్టారు.

అయితే సౌర విద్యుద్ఘటాల ఖర్చు అధికం. అందువల్లనే పరీక్షకోసం ఒక్క బోటును మాత్రమే నిర్మించటం జరిగింది. యు. ఎస్. ఎ. ఐ. డి. దీని నిర్మాణాన్ని ప్రారంభించింది. తక్కువ ఖర్చుతో నిర్మించే పద్ధతులు కనిపెట్టటంలో ఈ సంస్థ పరిశోధకులను ప్రోత్సహిస్తుంది.

రెండు సౌర ఘటమాలలు వాతావరణం అనుకూలంగా ఉన్నట్లయితే 150 వాట్ల విద్యుచ్ఛక్తి జనింప చేయగలవు. అంటే ఎండల కాలంలో రోజుకు 1000 మొదలు 1500 వాట్ల దాకా విద్యుచ్ఛక్తి జనింప చేయగలవు. ఈ విద్యుచ్ఛక్తితో రెండు మోటార్లను ఒకేసారి గంటకు అయిదు మైళ్ల వేగంతో నడిపించవచ్చు.

.....

భారత విజయానికి ప్రార్థన

దేవరకొండ, సెప్టెం 18

దేవరకొండ ముస్లింలు స్థానిక మసీదులో ఈ నెల 10 వ శుక్రవారము నమాజ్ అనంతరం భారత సైనికులు యుద్ధములో ఘనవిజయాలు సాధించాలని ప్రార్థనలు జరిపారు.

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద కృష్ణ తదియ
ఉ 7-55 అశ్విని రా 1-57
రాత్ర 9-47 మొ: 11-27 వరకు
[శాలివాహనశకము: 23-6-1887]
14-9-1965 మంగళవారము

గోల్కొండపత్రిక

ఫోన్ నెం. 35280

14 సెప్టెంబరు 1965 మంగళవారం

మిస్టర్ యుథాంట్ దౌత్యము

—o—

రావల్పిండిలో పాకిస్తాన్ నియంత ఫీల్డు మార్షల్ అయూబ్‌ఖాన్, పాక్ విదేశాంగ మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టోలతో చర్చలు ముగించుకొని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ యుథాంట్ ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ చేరిన తరువాత మొన్న ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ యుథాంట్ మన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రితో రెండు గంటలపాటు చర్చలు జరిపినారు. భారత—పాకిస్తాన్ దేశాల మధ్య ప్రస్తుతము కొనసాగుచున్న పోరాటాన్ని విరమింపజేసి శాంతిని నెలకొల్పడానికి, భద్రతా సమితి తీర్మానాల ప్రకారము, మన దేశానికి విచ్చేసిన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి మన వైపు నుండి హార్దికమైన స్వాగతము, సహకారము లభ్యము కాగలవు. భారతదేశము స్వయముగా శాంతి ప్రియ దేశము; గడచిన పదునెనిమిది సంవత్సరాల కాలములో, మహా నాయకుడు స్వర్గీయ జవహర్ లాల్ నాయకత్వాన భారతదేశము యెన్నో సందర్భాలలో ప్రపంచాన్ని యుద్ధ ప్రమాదాలనుండి రక్షించినది. అందువలన శాంతి ప్రియత్నాలు యెవరు జరిపినా అవి భారత దేశానికి హర్షదాయకమైనవే; ప్రత్యేకించి ఐక్యరాజ్య సమితిని ప్రపంచ శాంతికొరకు పటిష్ఠము, సమర్థవంతమూ చేయవలెనన్నది భారతదేశపు దృఢమైన అభిప్రాయము.

ఇంతకుముందు ఐక్యరాజ్య సమితికి భారతదేశము అందించిన సహాయ సహకారాలను గూర్చి ప్రస్తావించానికి ప్రత్యేకముగా వివరించవలసిన పనిలేదు. అందువలన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ యుథాంట్ ప్రస్తుతము జరుపుచున్న శాంతి ప్రయత్నాలకు భారతదేశము అన్ని విధాలా తోడ్పడగలదని చెప్పడములో యెంత మాత్రము సందేహము లేదు. అయితే ఒక ముఖ్యమైన విషయాన్ని మాత్రము ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి విస్మరించడానికి వీలులేదు; అది జమ్మూ కాశ్మీరు రాష్ట్రము భారతదేశములో అంతర్భాగమన్న సత్యము; ఐక్యరాజ్య సమితి గూడా యింతవరకు యీ సత్యాన్ని కాదనలేకపోయినది. సుస్థిరమైన యీ సత్యాన్ని విస్మరించకపోయినచో, భారతదేశపు అంతర్భాగమైన కాశ్మీరు మీద పాకిస్తాన్ ప్రతిక్షణమూ దురాక్రమణ జరుపుచున్న విషయము ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి సుస్పష్టము కాగలదు. భారతదేశము అంతర్భాగమైన జమ్మూ, కాశ్మీరు రాష్ట్రములోనికి చొచ్చుకొనివచ్చి పదునెనిమిది సంవత్సరాల క్రిందట మొట్టమొదటి దురాక్రమణ జరిపినది పాకిస్తాన్; తన దురాక్రమణలో నున్న ప్రాంతములోనుండి కొంత భూభాగాన్ని న్యాయవ్యతిరేకముగా కమ్యూనిస్టు చైనాకు ధారాదత్తము చేసినది పాకిస్తాన్; ఐక్యరాజ్యసమితి తీర్మానాలన్నిటిని సిగ్గువిడిచి అతిక్రమించినది పాకిస్తాన్.

శాంతి ప్రయత్నాలకు పూనుకున్న మిస్టర్ యుథాంట్ యీ యథార్థాలన్నిటిని గమనించక తప్పదు; యథార్థాలను పక్కకు తోసివేసినచో కాశ్మీరు సమస్యకు పరిష్కారము కుదరజాలదు. యుద్ధ విరమణను సాధించవలెనను పరిమిత ఉద్దేశ్యముతోనే మిస్టర్ యుథాంట్ భారత—పాకిస్తాన్ దేశాలకు బయలుదేరివచ్చినారు. యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించినది యెవరు, ప్రస్తుత పోరాటాన్ని రెచ్చగొట్టినది యెవరు అను విషయాలు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి మిస్టర్ థాంట్ భద్రతా సమితికి సమర్పించిన నివేదికలో స్పష్టముగా వెల్లడి యైనవి. గడచిన ఆగస్టు నెల అయిదవ తేదీనుండి పాకిస్తాన్ సాయుధ దుండగులు జమ్మూ, కాశ్మీరులోనికి చొచ్చుకొనిపోయినారని జనరల్ నిమ్మో అందించిన సమాచారాన్ని మిస్టర్ థాంట్ తమనివేదికలో వివరించినారు. ఈ విషయాలన్నిటిని మొన్న రెండుగంటల పాటు జరిగిన చర్చలలో మన ప్రధాన మంత్రి మిస్టర్ యుథాంట్‌కు వివరించినారని, భారతదేశము అన్ని వేళలా శాంతియుత పరిష్కారాలకే సిద్ధముగా నున్నదని శ్రీ శాస్త్రి విశద పరచినారని తెలియుచున్నది. మొత్తము మీద జమ్మూ, కాశ్మీరు రాష్ట్రములో పాకిస్తాన్ దుండగులు, సైనికులు యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించడము వలన భారత దేశపు సార్వభౌమాధికారానికి, సరిహద్దుల సమగ్రతకు, భారత దేశపు భద్రతకు భంగము కలుగుచున్నది. యుద్ధ విరమణ రేఖ అతిక్రమణలను, పాకిస్తాన్ దురాక్రమణలను శాశ్వతముగా అరికట్టడమే భారత దేశపు ప్రధాన ఆశయము. ఇందుకొరకు ప్రస్తుతమున్న యుద్ధ విరమణ రేఖను మార్చివేసి, భారత సైనిక దళాలు మరికొంత ముందుకు వెళ్ళి పాకిస్తాన్ దుండగుల దారులను, స్థావరాలను దిగ్బంధనము చేయడము చాల అవసరమనిపించుచున్నది. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి యీ దృష్టితో తమ శాంతి ప్రయత్నాలను కొనసాగించినచో యుద్ధ విరమణ సాధ్యమయి శాంతి నెలకొనగలదు.

—

అమృతసర్‌పై పాకిస్తాన్ బి-57 బాంబుల కూల్చివేత

అమృతసర్, సెప్టెం 18

పడు పాకిస్తాన్ విమానాలు నిన్న సాయంత్రము నగరముమీద దాడిచేసి, రెండు బాంబులను వేశాయి. వాటివల్ల కొద్దిపాటి అగ్నిప్రమాదం జరిగింది. అగ్నినిర్వాపకదళం వారునిన్నటి నుండి త్వరగా ఆర్పారు. ఒక స్త్రీ మరొక శిశువుకు కొద్దిపాటి గాయాలు తగిలాయి.

బి-57 బాంబరును మన సేనలు నేలకూల్చాయి. మూటికి నష్టం గలిగించాయి.

పాకిస్తానీ దుండగీండ్రను పట్టుకోటంలో కాశ్మీరీల సహాయం

జమ్ము, కాశ్మీరు రాష్ట్రంలో ప్రవేశించిన పాకిస్తానీ దుండగీండ్రను పట్టుకోటంలో భారతసైన్యానికి జమ్ము కాశ్మీర్ ప్రజలు ఎంతో సహాయం చేస్తున్నారు 1947లో జమ్ము కాశ్మీరు రాష్ట్రంపై పాకిస్తాన్ దండయాత్ర జరపగా ఆ పోరాటంలో చేసినట్లుగానే ఇప్పుడుగూడా ఈ రాష్ట్ర ప్రజలు పాకిస్తానీ దుండగీండ్రను తుడచి పెట్టటంలో సైన్యంతో సహకరిస్తూన్నారు. ఈ దుండగీండ్రు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడేవారని పాకిస్తాను చెప్పే మాటలకు వారు మోసపోవటం లేదు.

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలో అక్రమముగా ప్రవేశించిన దుండగీండ్రు ఆ రాష్ట్రంపౌరులేనని వారుతమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసమే పోరాడుతున్నారనీ పాకిస్తానీ చెప్పేమాటలలో నిజంలేదని ఒక్కసారి జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో పూంచ్ జిల్లాకు వెళ్ళి చూస్తే ఎవరికైనా తెలియగలదు. ఈ జిల్లాలో అధిక సంఖ్యాకులు ముస్లిములు. వీరు పాకిస్తాను దుండగీండ్రకు ఏ విధంగానూ సహాయం చేయక పోవటమేగాకుండా ఆ దుండగీండ్రు దుర్మార్గపు పనులేమీ చేయకుండా అరికట్టటంలోనూ వారిని తుడిచి పెట్టటంలోనూ భారత సైన్యానికి మొదటినుంచీ సహాయం చేస్తునేవచ్చారు.

ఈ పరిశీలకుడు ఇటీవల మెనుధార్ రంగానికి వెళ్ళటం జరిగింది. అక్కడ వందలాది ముస్లిం వాలంటీర్లు కమ్యూనికేషను మార్గాలను నిర్వహించటంలోనూ మన స్థావరాలను రక్షిస్తున్న జవానులకు సప్లయిలను అందచేయటంలోనూ సైన్యానికి సహాయం చేస్తుండగా ఇతడు చూచాడు. పాకిస్తానీలు నిర్విరామంగా శాల్పులు కొనసాగిస్తున్నప్పటికీ అనేక ఈ వాలంటీర్లు సైన్యానికి సహాయం చేస్తునే వున్నారు.

ఒకరోజున మనమారు 250 మంది ముస్లిం వాలంటీర్లు మందుగుండు సామగ్రి, రేషనూలు, కంచరగాడిదలకు మేత యితర సప్లయిలను మోసుకొని మనగస్తీ కేంద్రాలలో ఒకదాని వద్దకు చేరుకున్నారు. ఈ గస్తీ కేంద్రం చేరుకోవాలంటే వారు నాలుగు గంటలపేపు ఎంతో శ్రమించి ప్రయాణ చేయవలసి వుంటుంది. ఎతయిన కొండలపై వెళ్ళాల్సివుంది. ఒక కొండ నెక్కుతుండగా యుద్ధవిరమణ రేఖ అవతలివైపునుంచి శత్రువులు వారిపై శతఘ్నులను ప్రయోగించారు. కాశ్మీరులో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీలు కొందరు మనప్రాంతంలో ఒక గుట్టదగ్గరనుంచి వీరిపై తేలికరకపు మరతుపాకులూ రైఫిళ్ళూ ప్రయోగించారు. ఆ కిందటిరాత్రి వారు ఆ గుట్టదగ్గరకు చేరుకున్నారు.

అయితే ఈ శాల్పులకు సివిలియను వాలంటీర్లు ఎవరూ మాత్రం భయపడలేదు. శాల్పుల సమయంలో వీరు ప్రక్కగా వెళ్ళి దాక్కున్నారు. వీరికి కావలాగా వీరివెంట వస్తున్న సైనికులు విడిదోపులపై తిరిగి శాల్పులు శాల్చారు. ఆ దరిదాపులలోనే పుంచ్ మన శతఘ్నిదళాలని వైర్‌లెస్ ద్వారా వార్త పంపగా నిమిషాలలో వచ్చి శతఘ్నులు ప్రయోగించి శత్రువును నోరు మూయించారు, ప్రయాణీకులకు నష్టమేమీ సంభవించలేదు. నవ్వుతూ మాటలు చెప్పుకుంటూ వాలంటీర్లు ప్రయాణం కొనసాగించారు. 16 రోజులకు సరిపడేటట్లుగా సప్లయిలను అందించి వీరు అదే రోజు సాయంత్రం సురక్షితంగా తిరిగివచ్చారు.

ఈ విధంగా దుండగీండ్రను తుడిచిపెట్టటంలో సైన్యానికి ప్రజలు ఈ విధంగా బహిరంగా అనేక సందర్భాలలో సహాయం చేశారు మొఘార్ లోని ముస్లిములు వేలాదిమంది కలిసి కట్టుగా ఈ యేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుతుండగా పాకిస్తానీ దుండగీండ్రు వారిపై తుపాకులు ప్రయోగించిన సంఘటన గురించి మొఘార్‌కు చెందిన ముస్లిం యువకుడొకడు ఈవరకే వివరించాడు. ఆ యువకుని నాయకత్వం క్రిందనే ఆ ముస్లిములు స్వాతంత్ర్యదినోత్సవాలను జరిపారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరపాలని ఆ ముస్లిములు పట్టుపట్టారు. స్వాతంత్ర్య దినోత్సవాలను జరిపే వారినందరినీ చంపేస్తామని బెదరిస్తూ పాకిస్తానీ దుండగీండ్రు తమ పదెంటు ద్వారా కబురు పంపారు. ఈ బెదరింపునకుభయపడక ముస్లింయువకులు సమావేశమై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వీరికి నాయకత్వం వహించిన ఆయువకుడు ప్రసంగిస్తుండగా, దుండగీండ్రు దూరంగా దాక్కొని, వీరిపై తుపాకులు ప్రయోగించారు. ఈప్రాంతంలోని మన సైనికులు వారిపై మోర్టార్లనూ, తేలిక మరతుపాకులనూ ప్రయోగించి శత్రువులు దాగివున్న స్థానాన్ని పూర్తిగా నాశనం చేశారు. "ఆ తరువాత సభ నిర్విఘ్నంగా కొనసాగింది శత్రువులు ఒక్క తుపాకిని గూడా ప్రయోగించలేదు."

దుండగీండ్రు ఎంతమంది ఎక్కడెక్కడ దాగివున్నారో మొదట సైన్యానికి తెలియదు. అయితే ఈ సమాచారాన్ని గూడా ముస్లిములు సైన్యానికి అందచేస్తున్నారు. దుండగీండ్రను పట్టుకోటానికీ, వారి కీలక స్థానాలను ధ్వంసము చేయటానికీ, జవాన్లకు ఈ సమాచారం ఎంతగానో సహాయం పడింది.

ఆగస్టు 30వ తేదీన రజౌరీలోని ముస్లిం పౌరులు, స్థానిక సైనిక కమాండర్‌ను కలుసుకొని, అతనికి పూర్తి సహకారం యిస్తామని హామీనము చేశారు. కాశ్మీర్ విముక్తి కోసము పాకిస్తానీ దుండగీండ్రు పోరాడుతున్నారని పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నందుకు వారి నాయకుడైన ఆ ప్రాంతపు శాసనసభ్యుడు ఎగతాళి చేశాడు. మొత్తం పాకిస్తాన్ అంతటిలోనూ 80,000మంది పౌరులకు మాత్రమే వోటింగ్‌హక్కు వుండగా, పూంచ్ జిల్లా ఒక్కదానిలోనే 1 లక్ష పాతిక సామాన్య ఎన్నికలలో 2,00,000 మంది ముస్లిము వోటర్లు వోటు చేశారని అతడన్నాడు. ఖురాన్ నుంచి ఉదాహరణలు చూపుతూ పాకిస్తాన్ చేసే పనులు ఇస్లాంమతానికే వ్యతిరేకమైనవని అతడు నిందించాడు. అతనితోవున్నవారు కూడా ఇటువంటి భావాలనే వ్యక్తం చేశారు. అన్ని విధాలా సైన్యానికి సహాయము చేస్తామని వారు వాగ్దానం చేశారు.

ఈ ప్రాంతంలోని ప్రజలు సహాయం చేయటానికి పూర్తిగా నిరాకరించటముతో పాకిస్తానీదుండగీండ్రకు నిలువనీడలేకపోయింది. పాకిస్తానీ దుండగీండ్రు ఇళ్ళుతగులబెట్టటం, దోచుకోటం మొదలయిన పోరాటాలకు ఒడిగట్టి గ్రామస్తులను వాహనాలను పెట్టారు. స్త్రీలపై అత్యాచారాలు జరిపారు. అనేకమందిని చంపేశారు. 1947లో కాశ్మీర్‌పై దండయాత్రి జరిపిన వారికీ ఈ దుండగీండ్రకూ వ్యత్యాసములేదనీ, వీరు ప్రజలపై ఘోరకృత్యాలు చేశారనీ ఇప్పుడు ప్రజలకు విశదమైంది.

లాహోర్ సియాల్‌కోట్ కోట్ విభాగంలో మరికొన్ని విజయాలు

న్యూఢిల్లీ, సెప్టెం 18

లాహోరు సియాల్‌కోటు విభాగంలో గత ఇరువది నాల్గు గంటలలో జరిగిన పోరాటంలో భారత పదాతిదళాలు కొన్ని చోట్ల క్రొత్తగా విజయాలు సాధించాయి మరికొన్నిచోట్ల శత్రువులు జరిపిన ఎదురు దాడులను విచ్ఛిన్నంచేశాయి.

చాంబ్ సెక్టరియన్ విభాగంలో శత్రువులతో మనదళాలు పోరాడుతున్నాయి, 12వ తేదీన మూడు టాంకులను ధ్వంసం చేశాయి.

జమ్మూ సియాల్‌కోట్ విభాగములో మన సైన్యాలు మరికొంత ముందుకు పోయి రెండు శత్రుస్థానాలు ఆక్రమించాయి.

బాహూ విభాగంలో శత్రువుల ఎదురుదాడులకు తిప్పికొట్టడంలో వారు ఫిరంగిశాల్పుల ప్రారంభించారు.

కామూర్ విభాగంలో శత్రువులు ఎదురు దాడుల ప్రారంభించడానికి పూర్వమే వారిని తిప్పికొట్టడం జరిగింది.

తిత్వాల్ విభాగంలో కృష్ణగంగా నది వరకు భారత దళాలు పురోగమించి తిత్వాల్‌కు ఈ శాన్యంగా ఐదు మైళ్ళదూరంలో రెండు కీలక స్థానాల ఆక్రమించాయి. యుద్ధవిరమణ రేఖకి అవతలివైపు గల మీర్‌పూర్ నిర్జీవ్రంసంచేయబడింది. ఇప్పుడు భారత దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో కృష్ణగంగా నదికి తూర్పుగా కల అన్ని ప్రాంతాలను మీర్‌పూర్‌ను సమర్థముగా కాపాడగలవు. ఉరిభాగంలో మన బలాలు మరో రెండు స్థావరాలలో శత్రు నిర్మూలనం చేసి ఈ ప్రాంతములో తమ స్థితిని మరింత మెరుగు పరచుకున్నాయి. ఉరికి వాయవ్యంగా 7 మైళ్ళదూరంలోగల ధూంధిమలి అనుపాకిస్తాన్ స్థావరాన్ని మన సైన్యం ఆక్రమించుకున్నది. సెప్టెంబర్ 11వ అమృత్‌సర్ వద్ద కూల్చబడిన రెండు పాక్ విమానాల అవశేషాలనుండి ఒక పాక్ సైనిక అధికారి స్క్వాడ్రన్ లీడర్ మునీర్ హుసేన్ శవం బయటికి తీయబడినది.

.....

జోధ్‌పూర్ వాసుల మనస్థైర్యం

శత్రువిమాన దాడులు భగ్నపరచలేదనిముఖ్యమంత్రి ప్రకటన

జైపూర్, సెప్టెం 18

జోధపూర్ ప్రాంతంమీద పాకిస్తానీ విమానాలు దాడిచేసి ఇరవై బాంబులవరకూ వేశాయి. మనకు నష్టమేమీ జరుగలేదని అధికారులు ప్రకటించారు.

పాకిస్తానీయులు వివక్షత లేకుండా బాంబులు వేశారని, ప్రజలను భయకంపితులను చేయుటే వీరి ఉద్దేశ్యమని ముఖ్యమంత్రి శ్రీ మోహన్ లాల్ సుఖాడియా అన్నారు. జైసల్మేర్, బేరారు, జోధపూర్ జిల్లాలలో వర్షం కురిసి వచ్చిన ముఖ్యమంత్రి ప్రజల మనస్థైర్యము తెడలేదన్నాడు.

"హష్మత్ పేటకు బస్సు వసతి"

స్థానిక ప్రజల అభ్యర్థన

హైదరాబాదు, సెప్టెం 18

హష్మత్ పేటకు బస్సుసౌకర్యము లేకుండువల్ల స్కూళ్ళకు, మరియు ఉద్యోగములకు వెళ్ళేవారికి చాల యిబ్బందిగా యున్నది. సికిందరాబాదు స్టేషన్ నుండి, మడ్‌ఫోర్టు కాడు బండరోడ్డువైగా లోయినపల్లికి వెళ్ళే ఏ. బస్సును, మడ్‌ఫోర్టు నుండి, కాడుబండరోడ్డువైగా గాకుండ చిక్ విలేజ్ రోడ్డుగుండా, హష్మత్ పేట్ రోడ్డువైగా, లోయినపల్లికి వెళ్ళినట్లయితే హష్మత్ పేట ప్రయాణీకులకును, నీలారామపురమువారికి పీటి మధ్యనే జనావాసాలపైన నివసించేవారికిని యెంతోసౌకర్యముగా యుంటుంది. అదేకాకుండగ నెం.4 బొల్లారం. మరియు స్టేషన్‌కువచ్చే బస్సురద్దు కూడతగ్గి, కమేలావారికిని తిర్మలగిరి విలేజ్ వారికికూడ మేలేరలుగుతుంది. యికపోతే ఏ. కాడుబండరోడ్డువైగా వెళ్ళకుండువల్ల వారికికలిగే అసౌకర్యము లేదు. కాడుబండుకూడా సనత్‌నగర్‌కు వెళ్ళే యెన్ని యో బస్సులవసతికలవు. —....

మల్కాపురము ఉపాధ్యాయుల దినము

మల్కాపురం, సెప్టెం 18

మల్కాపూర్ కాలూకాండూరు స్థానిక కేంద్రపాఠశాల ఆధ్వర్యమున గల పాఠశాలలు సంగంకలాన్: కర్నకోట, వోగిపూర్, శంకరరెడ్డిపల్లి, కోటబాస్‌పల్లి, మిట్టాబానీపల్లి, అయినెల్లి మల్కాపూర్ గని, రాయిపల్లి ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు, విద్యార్థులు కలసి పాఠశాల భవనమందు తేది 4-9-65న శ్రీయుత నర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగారి అన్మదినసందర్భమున ఆ రున ఆయురారోగ్యముగూర్చి రాత్రంతయు ప్రార్థనలు: భజనకార్యక్రమము జరుపనైనది. ఉపాధ్యాయుల పద్యముల పోటీలు జరుపబడినవి.

మరుసటిదినము రాష్ట్రపతి చిత్రపటమును పుష్పమాలలచే అలంకరింపబడినది. శ్రీ పెంటారెడ్డి విద్యానుభూధ్యక్షుల అధ్యక్షతతో శ్రీ రాయిరెడ్డి సర్పంచు సభను ప్రారంభిస్తు "ఉపాధ్యాయుల సంక్షేమమే దేశ దేశ సంక్షేమము" అనిచెప్పుచు ప్రజలు ఉపాధ్యాయరీతికి మనసారా విరాళములు ఇచ్చుటఅవసరమనిఉద్బోధించిరి శ్రీ కే. చంద్రప్ప ప్రధానోపాధ్యాయులు కేంద్రపాఠశాల శ్రీ వి. విశ్వనాథం, శ్రీ నర్సింహప్ప; శ్రీ యం. వీరప్ప శ్రీ మహబూబ్ అలీ తదితర ఉపాధ్యాయులు రాష్ట్రపతి జీవితచరిత్రను: ఉపాధ్యాయ దినమహత్మ్యముగూర్చి ఉపన్యసించిరి.

మనస్థయిర్యం ఉన్నతస్థాయిలో ఉన్నదని చెప్పారు. సరిహద్దు ప్రాంతంమీద జరిగిన దాడులను మన బలాలు తిప్పికొట్టాయన్నారు. శత్రువిమాన దాడులు జరిగినా ప్రజల మనస్థయిర్యము తెడలేదన్నారు.

కరాచీకి ఇరాక్ ప్రధాని ప్రయాణం

టెహరాన్, సెప్టెం 18

భారత-పాకిస్తాన్ యుద్ధంలో పాకిస్తానుకు ఇరాక్ చేయగలిగిన సహాయాన్ని గూర్చి సంప్రదించుటకు, ఇరాక్ ప్రధాని అబ్దుల్ రహ్మాన్ బాజాజా నేటిరాత్రి కరాచీకి బయలుదేరుతున్నారు. పిరిటెంట్ టర్కీ విదేశాంగ మంత్రి హుస్సేనీసేన్ కూడా వెళ్ళారు. టర్కీ విదేశాంగ మంత్రి నేటి ఉదయం టెహరాన్ వస్తారని భావించబడుతున్నది.

జనరల్ నిమ్మోతో ఉథాంట్ సంప్రదింపులు

న్యూఢిల్లీ సెప్టెం 18

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ జమ్ముకాశ్మీరులోని సమితి ప్రధాన పరిశీలకుడు జనరల్ నిమ్మోనుకలిసి నేటిఉదయం సాంకేతిక అంశాలను చర్చించారు. మాస్కో మీదుగా న్యూయార్కులోను సమస్యవిషయమై సంప్రదించేందుకు ఉథాంట్ ఢిల్లీలోని పోలియట్ ఛార్జిడి అఫేర్స్ అలెగ్జిరోడియోనోవ్‌లోను తమను కలుసుకొనున్నారు. నేటి ఉదయం శ్రీమతి విజయలక్ష్మీపండిత్ ఉథాంట్‌నుకలసింది.

7 వ సంయుక్త వారం

ప్రేక్షకులు ఆటల వేళలు మార్పు గమనించగలరు.

ప్రతిరోజు 3 ఆటలు:

1-45, 5-00, 8-15

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా: అశోక్‌కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిల్ సేన్, జానీవిస్కీ, మధుమతి.

నిర్మాత, దర్శకుడు
దులాల్ గుహ

సంగీతం:
సలీల్ చౌధరి

రాయల్ - హైదరాబాద్
ఆటలు: 1-45, 5-00, 8-15
-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

2వ వారం

అమెరికా బై నైట్

ఈస్టుమన్‌కలర్, పనోరమాటిక్ స్క్రీన్
(వయోజనులకు మాత్రమే)

జమ్‌ఖుద్ మహల్
(పూర్తి ఏర్‌కండిషన్డు). హైదరాబాద్

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పు గమనించగలరు.

3-00, 6.00, 9.00

అద్భుత ఆకర్షణలు

1. స్పింగ్ టైమ్‌ఇన్ హాలెండ్
2. బిలో ది రియో గాండి

గురువారం వరకు "కాశ్మీర్ రంగం" యొక్క రాజా వార్తా చిత్రం కూడా చూపించబడును.

—హన్స పిక్చర్స్ రిలీజ్

సికింద్రాబాద్ - పెరేడ్ గ్రౌండ్‌లో
ప్రముఖ ప్రదర్శనం
గ్రేట్ ఓరియంటల్ సర్కస్
17-9-65 రాత్రి 8-0గం॥ గొప్ప ప్రారంభం
గౌరవనీయమైన హైద్రాబాద్ మేయర్
శ్రీమతి బి. సరోజినీదేవి పుల్లారెడ్డి
ప్రారంభోత్సవంజరిపెదరు.

ORIENTAL CIRCUS



* ఇండియన్ సర్కస్‌లో అత్యధునాతనమైన దృశ్యములన్నిటిని చూడండి.
* ప్లాస్టిక్ బోన్‌లెస్ నటనలో మలయాసుందరి మిస్ టోటో
* భయోత్పాతమైన బార్‌మీద గడకర దృశ్యం.
* ఆంధ్రదేశవాసి శ్రీ కేశవరావు నిర్వహణలో క్రూర జంతువుల ప్రదర్శన.
* 40' జీప్ అప్ మరియు గ్లోబ్‌లో మోటార్ సైకిల్ నడుపుట.
* అందమైన సుశిక్షిత గుర్రపైన పరుగుపందెం.
* మాస్టర్ గులాంజీ ఎత్తుమీద బ్యాలన్స్ కార్యక్రమములు.
* అందమైన కిరి ముసి పాపకలతో సైకిళ్లపైన దృశ్యములు.

అన్ని అత్యధునాతనమైన ప్రదర్శనలే.

రేట్లు: బాక్స్ (సింగిల్)	రు: 3-50	1 వ తరగతి:	2-50
	2 వ తరగతి	1-25	గ్యాలరీ. 0-70
3 సం॥ లోపు పిల్లలకు: (సింగిల్)	రు: 2-50	1 వ తరగతి:	1-50
	2 వ తరగతి	రు: 0-80	గ్యాలరీ: 0-40

18-9-65 నుండి ప్రతిరోజు 2 ఆటలు: 6-15, 9-30
శని,



గౌహతి చమురు శుద్ధి కర్మాగారం

భారతదేశంలో పబ్లిక్ రంగములో చమురు శుద్ధి కర్మాగారం ప్రప్రథమముగా గౌహతివద్దనే యేర్పాటు చేయబడింది. 1962జనవరిలో ఈకర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమయింది. 1962 జనవరి 1 వ తేదీన ఈ చమురు శుద్ధి కర్మాగారానికి ప్రారంభోత్సవం జరుపుతూ స్వర్గీయ ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ దేశానికిఉగాది కానుకగా దీన్ని సమర్పించారు.

రుమేనియా ప్రభుత్వ సహకారముతో ఏర్పాటుచేయబడిన ఈప్రాజెక్టు స్థాపనకు 18 కోట్ల రూపాయలు ఖర్చయింది. భారత, రుమేనియా దేశాల స్నేహచిహ్నంగా ఇదిచిరకాలం నిలువగలదు.

అస్సాం ఎగువభాగంలోని నజీరా కటియ, మోరల్ చమురు గనులలో లభ్యమవుతే ముడి చమురు ఏడాదికి 7 లక్షల, 6 వేల టన్నులు శుద్ధిచేయటానికి రూపొందించబడిన ఈచమురు శుద్ధి కర్మాగారం తులనాత్మకంగా చాలాకాలం క్రిందటే పూర్తిచేసింది. సగటున నెలకు 68 వేల టన్నుల చమురు శుద్ధి చేయవలసిఉండగా ఈ కర్మాగారం గత మార్చినెలలో 82961టన్నుల చమురు శుద్ధిచేసి రికార్డు స్థాపించింది. దీనితో ఈ చమురు శుద్ధి కర్మాగారం ఏడాదికి 7 లక్షల 6 వేల టన్నుల చమురు శుద్ధి చేయాలని నిర్ణయించిన లక్ష్యాన్ని 1964-65 లో గూడా సాధించడం జరిగింది.

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే విషయములో ఈ చమురు శుద్ధి కర్మాగారం తీవ్రమయిన అడ్డంకులు అధిగమించవలసి వచ్చింది. ఈ చమురు శుద్ధికర్మాగారానికి నీరు ముఖ్యంగా బ్రహ్మపుత్రా నది నుంచి పైప్లయి అవుతుంది. 1963లో వర్షాకాలానంతరం, బ్రహ్మపుత్రనది ప్రవాహ మార్గం మారటముతో, వీటితోడే యంత్రాలున్న ప్రాంతములో ఇసుక, బురద పేరుకోటం, దీనిఫలితముగా 16రోజుల పాటు చమురు శుద్ధి కర్మాగారాన్ని మూసేయవలసి రావటం జరిగింది. డ్రెజ్జింగ్ సహాయముతో ఈ గడ్డు పరిస్థితి నుంచి బయటపడటానికి వీలయింది. ఈ చమురు శుద్ధి కర్మాగారం ఏటా ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ ఉంటుందనే అనుకోవాలి.

గౌహతి చమురు శుద్ధి కర్మాగారములో ప్రస్తుతం మోటార్ స్పిరిట్, కరోసిన్ నూనె, తక్కువ మేలురకం కిరసనాయిల్, హైస్పీడ్ డీసెల్ ఆయిల్, లైట్ డీసెల్ ఆయిల్ ఫర్నేస్ ఆయిల్, కోక్, తయారవుతున్నాయి. వీటివలన విదేశ మారక ద్రవ్యం బాగా అదా అవుతున్నది.

క్రిందటేడు సిలిగూరీ నుంచి 250 మైళ్ళ పొడవుపైప్ లైన్ను ఏర్పాటు చేశారు. ఈ చమురుశుద్ధి కర్మాగారంలో తయారయ్యే వస్తువులను ఇంతకు ముందు రైల్వే వ్యాగన్ల ద్వారా యితర ప్రదేశాలకు పంపేవారు. గౌహతి సిలిగూరీ పైప్ లైన్ను ఏర్పాటుచేయటాన్ని దేశంలో చమురు చరిత్రలో ముఖ్యమయిన సంఘటనలో ఒకటిగా పరిగణించాలి దీన్నిఏర్పాటు చేయటములో రైల్వేలకు ఈ వస్తువులను రవాణా చేసే భారం తగ్గింది. ఇంతేగాకుండా, వీటిని తక్కువ ఖర్చుతో త్వరగా చమురును సరఫరా చేయ వీలవుతున్నది.

గౌహతిలోని చమురు శుద్ధి కర్మాగారపు ప్రస్తుత స్థితి, దీనిలో వివిధ కార్యకలాపాలను విస్తృతపరచటానికి అనువైందిగా వుంది. దీనిఉత్పత్తి శక్తిని ఏడాదికి 10 లక్షల టన్నులకు పెంచటాన్ని గురించి ప్రస్తుతం తీవ్రముగా ఆలోచిస్తున్నారు. ఈ చమురు శుద్ధి కర్మాగారం లో లభ్యమవుతే వాయువునుంచి ద్రవరూపములో పెట్రోలియం వాయువును తయారు చేయాలని గూడా తలపెట్టారు. ఇండ్లలో ఉపయోగించుటానికి యీ వాయువును యీ చమురు శుద్ధి కర్మాగారం అచిర కాలములో సప్లయ్ చేయగలదనిఅనుకుంటున్నారు.

ఈ కర్మాగారంలో పిల్లలకి తగు సౌకర్యాలు కలుగచేయటానికి వేర్వేరు పథకాలు అమలుపరచబడుతున్నాయి. ఈ కర్మాగారపు సిబ్బందికి వినియోగపడటానికి ప్రస్తుతం చిన్న ఆసుపత్రి ఒకటి వుంది. పూర్తి హంగులు గల ఆసుపత్రి భవనానొకదాన్ని ఇప్పుడు నిర్మిస్తున్నారు. ఈ కర్మాగారములో పనిచేసే సిబ్బందికి వసతి సౌకర్యము కలుగచేయటానికి కొత్తగా ఒకవసతి వాడను కూడా నిర్మిస్తున్నారు. ఇతర సౌకర్యాలు కూడా కలుగచేయబడుతున్నాయి.

అప్రెంటిస్సులకు శిక్షణ ఇవ్వటానికి ఈ చమురుశుద్ధి కర్మాగారములో శిక్షణ కేంద్రం ఒకటుంది. యీ కర్మాగారములో పనిచేస్తున్న వారికోసం దీనిలో పునశ్చరణ తరగతులనుగూడా నిర్వహిస్తున్నారు.

పట్టణ ప్రాంతాలలో స్థలాల ధరల పెరుగుదల

పట్టణ ప్రాంతాలలో స్థలాల ధరలు విపరీతముగా పెరుగుతున్నాయి, ఫలితంగా ఇండ్ల కరీదు పెరుగుతోంది. పట్టణాభివృద్ధి ప్రణాళికలు అమలుపరచేందుకు భూములు సేకరించేందుకు ఎక్కువ సొమ్ము వెచ్చించవలసి వస్తున్నది. పట్టణాలలో ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో గృహ వసతి కల్పించేందుకు సాధ్యమైనంత తక్కువ ధరకు పెద్దఎత్తున భూమి సేకరించవలసి ఉన్నది. ప్రస్తుతము ప్రతి నగరములోనూ ఖాళీస్థలాలు కొంతభాగము మాత్రమే ఉపయోగములో ఉన్న స్థలాలు చెప్పుకోదగినంత ఎక్కువగానే ఉన్నాయి. ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధి సాధించి ఈ ఖాళీ స్థలాలలో మంచి ఉద్యానవనాలు, నూతన గృహాలు నిర్మించవచ్చును.

పబ్లిక్ రంగములో అయితేనేమి ప్రయివేటు రంగములో అయితేనేమి క్రొత్తగా పరిశ్రమలు మొదలైనవి నెలకొల్పడానికిగాను పట్టణము మధ్యలోఉన్న స్థలాలు ధరలు విపరీతంగా ఉంటే ఊరి పొలిమేరలలో చవకస్థలాలకు ఎగబడడము తరచు జరుగుతూ ఉంటుంది. ఇందు మూలముగా పెద్ద మొత్తములో సొమ్ము వృధాకాకతప్పదు. అక్కడ ముంచినీటి సౌకర్యము, మురికినీటి పారుదల, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు క్రొత్తగా కలిగించడానికి ఎంతో డబ్బు వృధాగా వ్యయముకావడమే కాదు. ఎంతో శ్రమకూడా వృధా అవుతుంది. అయితే ఈ భూములను సేకరించడములో కూడా కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నది. కొంత మంది ప్రయివేటు వ్యక్తులు ధరలు పెరిగితే అమ్ముకోవచ్చునన్న దృష్టితో ఈ భూములు ఏనాడో కొని ఉంచడము. మంచి ధరవస్తేకాని వారు అమ్మజూపక పోవడము జరుగుతున్నది. అందువల్ల ఇటువంటి అవసరాలకుగాను స్థానిక అధికారవర్గాలు లేదా పట్టణాభివృద్ధిశాఖ సబబైన ధరకు కావలసినంత భూమి సేకరించి ఇవ్వవలసి ఉంటుంది. ఇలాభూములు సేకరించడానికి భూమి సేకరణ చట్టము కొంతవరకు ఉపయోగపడుతుంది. ఈచట్టంక్రింద కావలసిన భూములకు మార్కెట్ ధర ప్రకారము పరిహారము చెల్లించి వాటిని స్వాధీనము చేసుకొనవచ్చును.

అయితే ఈ విషయములో కూడా అనేక చిక్కులు ఎదుర్కోవలసి వస్తున్నది. పట్టణాభివృద్ధి ప్రణాళిక ఏదైనా అమలు జరపాలన్న నిర్ణయము జరిగిన మరుక్షణములోఊరి చివర ఉన్న స్థలాల ధరలు పెరుగుతాయి. అభివృద్ధి కార్యక్రమాలకు అస్థలాలు సక్రమమైన ధర చెల్లించికొనవలసి వస్తున్నది. ఇందువల్ల పట్టణాభివృద్ధి శాఖ లేక స్థానిక అధికార వర్గాలు ఖాళీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణాలవార్లలో విస్తృత ప్రాంతాలు చాలా ముందుగా సేకరించడము ఎంతో అవసరము. కాని ఇది అన్ని సందర్భాలలో సాధ్యము కాదు. ఆయా ప్రభుత్వ సంస్థలు, ప్రస్తుత అవసరాలనుమించి స్థలాలు సేకరిస్తే ఇతర మామూలు ప్రయివేటు వ్యక్తులు, సంస్థలతో పాటు ప్రభుత్వము కూడా చట్టా వ్యాపారములోకి దిగిందని విమర్శవస్తుంది. అదీకాక స్థానిక అధికార సంస్థలకు ఇందుకు చాలిన మేరకు నిధులు ఉండవు. అయితే ఇటువంటి భూములపై అభివృద్ధి పన్ను విధించి అదనపు నిధులు సేకరించవచ్చును. దీనికితోడు ఆయా స్థానిక అధికార వర్గాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వము దేశములో పట్టణ ప్రాంతాలలో స్థలాల ధర మరీ విపరీతంగా పెరగకుండా నివారించేందుకు క్రొత్త శాసనాలు చెయ్యవచ్చును; చట్టబద్ధమైన ఇతర చర్యలు తీసుకొనవచ్చును.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధనకు ఇలా పట్టణ ప్రాంతాలలో భూముల సేకరణ ఎంతో అవసరం.

—శ్రీ కె. ఏ. రామస్వబ్రహ్మణం

తృతీయ అఖిలభారత సంగీత నృత్య పోటీలు

నవ్యనాటక కళా సమితిచే జనవరిలో నిర్వహణ

హైదరాబాదు, సెప్టెంబరు 18

వై. యం. సి. యే ఆధ్వర్యాన జరిగే తృతీయ అఖిలభారత సంగీత నృత్య పోటీలను 1966 వ సంవత్సరం జనవరి మాసంలో నవ్య నాటక సమితి నిర్వహిస్తుంది. దాని ఈ నిర్వహణకు పెద్దలతో ఒక కమిటీ ఏర్పరచబడింది.

ఈ కమిటీకి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పోషకులు, మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, అన్నపూర్ణ పిక్చర్సు నిర్మాత శ్రీ మధుసూధనరావులు ఉపపోషకులు; సినిమా నటకులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు. శాసనసభ్యులు శ్రీ మూర్తి రాజులు అధ్యక్షులు.

పాఠ్యాంశ కళనటీ నటకులనూ, సంగీత కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ పోటీలు నిర్వహించబోతున్నారు.

సీనియర్ కళాకారులకు వీటా బహూకరించేందుకు, మూడు వేల రూపాయల బహుమతులు ఇరిదుచేసే రోలింగ్ కప్పును శ్రీ మూర్తిరాజుగారు ఇవ్వ నిశ్చయించారు. ఈ రోలింగ్ కప్పుతో పాటు, ప్రథమ, ద్వితీయ శ్రేణిలో వచ్చే కళాకారులకు ఉచితమైన బహుమతులను కూడా ఇస్తారు.

పోటీల వివరాలు కావలసినవారు, కార్యదర్శి, వై. యం. సి. యే, వారాయణగూడా, అని గాని, నవ్యనాటక సమితి, వివేకనగర్ అని గాని వ్రాయవచ్చును.

దేశ రక్షణకు రాష్ట్ర ప్రజల సంసిద్ధత

అన్ని వర్గాలవారిచే విరివిగా విరాళాల వసూళ్లు; రక్తదాన ప్రకటనలు

హైదరాబాదు, సెప్టెం 18

మొన్నరాత్రి నగరములో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర న్యాయశాఖామంత్రి శ్రీ నరసింహారావు, ప్రజలంతా మనస్సుయిర్యాన్ని వీడకూడదని ఉద్బోధించారు ఈసమావేశములో కమ్యూనిస్టు నాయకులు మక్దూం మొహియొద్దీన్, డిప్యూటీ మేయర్ రహ్మాతలీ, జాతీయ కాశ్మీర్ సంఘటన కార్యదర్శి హాషీం, వైద్య కళాశాల విద్యార్థి ఒకరూ సభలో ప్రసంగించారు.

శాసన సభాపతి శ్రీ సుబ్బారెడ్డి

విజ్ఞప్తి

ఖమ్మంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశ రక్షణకు సర్వత్యాగాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని రక్షణ నిధికి, జవాన్ల కుటుంబ సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం జిల్లా యమయక్షేమ సమావేశములో ముస్లింలంతా పాకిస్తాన్ దుండగాలను ఖండిస్తూ, దేశ రక్షణకు సాయపడాలనినిర్ణయించారు.

విజయానికి మాజీ సైనికుల ప్రార్థనలు

గోల్కొండ దుర్గంలోని మసీదులో, వేయిమందికిపైగా మాజీ సైనికులు మనసేనల విజయాన్ని ఆకాంక్షిస్తూ నిన్న ప్రార్థనలు జరిపారు.

దేశరక్షణలో మాజీ సైనికులంతా పాల్గొనాలని ప్రార్థనలను జరిపించిన ఖాజీ ఖ్వాజా మొయిద్దీన్ విజ్ఞప్తి చేశారు. పాకిస్తానీ ప్రచారం తప్పుదారి పట్టిస్తుందిగనుక దొంగదాటుగా వచ్చిన పాకిస్తానీ సాహిత్యాన్ని చదువ వద్దని జమయత్ ఉలేమా రాష్ట్రశాఖకార్యదర్శి మౌలానా అబ్దుస్సుభాన్ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

ధరలను అదుపులో పెట్టుటకు వస్త్ర వ్యాపారుల నిర్ణయం

హైదరాబాద్ వస్త్ర వ్యాపారుల సమావేశంలో వృత్తిదారులంతా దేశ రక్షణకు తోడ్పడాలని, ధరలను అదుపులో పెట్టాలని తీర్మానించారు.

కార్మికుల దీక్ష

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు కార్మికులు ఆదివారం పనిచేసి కట్టిన ఆదాయాన్ని దేశ రక్షణకు ఇవ్వాలని నిర్ణయించారు.

పోస్టల్ అకౌంట్స్ ఆఫీసియేషన్, ఆడిట్ శాఖ డిప్యూటీ డైరెక్టరు కార్యాలయ సిబ్బంది, దేశ రక్షణకు ప్రోజాలొడ్డుతామని ప్రతిజ్ఞబూనారు.

ముస్లిములచే పాకిస్తాన్ దురాక్రమణ ఖండన

అనంతపురం, నెల్లూరు ముస్లింలు పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ, దేశ రక్షణకు తోడ్పడుటకు నిశ్చయించారు. అనంతపురం కాలేజి విద్యార్థులు దేశ రక్షణకు దీక్షబూనారు.

తిరుపతిలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఈ అదనును విని యోగించుకొని శాశ్వతముగా సంపూర్తిగా విముక్తి చేయాలని వీరోచితుగవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగారన్నారు.

కర్నూలు వైద్య కళాశాలలో జరిగిన సమావేశంలో వక్తలంతా వైద్యులు దేశరక్షణకు సిద్ధంగావుండాలని హెచ్చరించారు.

దేశరక్షణకు తోడ్పడాలని, జవాన్ల కుటుంబాల సంక్షేమ నిధికి విరివిగా విరాళాలను వసూలు చేయాలని శ్రీనాథ వైద్య కళాశాల విద్యార్థులు నిర్ణయించారు.

దేశరక్షణకై పోరాడుటకు తమ సంసిద్ధతను తెలుపుతూ, దక్షిణ రైల్వే రామగుండం డివిజన్ రైల్వే కార్మికులు ప్రధానికి జాబు వ్రాశారు

ఖమ్మంలో ఉపాధ్యాయ సంక్షేమ దినం

ఖమ్మం, సెప్టెంబరు 18

ఖమ్మంలో స్థానిక పాఠశాలలలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం వైభవంగ జరిగింది. వర్తకుల పురమందిరంలో జరిగినబహిరంగ సభకు పాఠశాలల పర్యవేక్షణాధికారి శ్రీ యం. ఆర్. నాథం అధ్యక్షత వహించారు. ప్రాథమిక విద్యాధికారి బేసిక్ శిక్షణాలయములో అధ్యాపకులు శ్రీ పి. రామారావు, సెకండరీ విద్యాధికారి పాఠశాలల ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ శ్రీ పి. వి. రామకృష్ణారావు, ఉన్నత విద్యాధికారి ఆర్ట్సు కాలేజీలో ఉపన్యాసకులు శ్రీ వై. వి. రెడ్డి, పంచాయత్ రాజ్యంలో విద్యాలయముల పాత్రను గురించి శ్రీ యల్. నరసయ్య ప్రసంగించారు. 'పంచాయత్ రాజ్యమును పటిష్టము చేయవలసిన బాధ్యతయెల్లరిపై ఉన్నదని అధ్యక్షులు వక్కాణించారు. శ్రీ రాజ్యం, స్వాధ్యాయమండలి తరపున వందన సమర్పణం చేశారు.

ఆంధ్ర కాలిజోన్నత పాఠశాల, కళాశాలల సంయుక్తాధ్యర్యమున జరిగిన బహిరంగసభకు, జిల్లా విద్యాశాఖాధికారిణి, కుమారి బి. టి. శేష అధ్యక్షత వహించారు. ఆర్ట్సు కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె. వై ఎల్. నరసింహారావు రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, గుణగణాలను గురించి ఉపన్యసించారు. స్థానిక ప్రముఖులు కూడా ప్రసంగించారు. రిశాబ్ బజారులోని అభ్యసన ఉన్నత పాఠశాలలో జరిగిన బహిరంగ సభకు ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రీ పి. వి. రామకృష్ణారావు, అధ్యక్షత వహించారు. విద్యార్థుల శీల నిర్మాణములో ఉపాధ్యాయునిపాత్ర అను అంశముపై శ్రీ గెల్లా శేషరావు, శాసనమండలిసభ్యులు శ్రీ హీరాలాల్ మోరియ ప్రభృతులు మాట్లాడారు. ప్రధానమంత్రి సందేశాన్ని శ్రీ యస్. రామారావు చదివించారు. పాఠశాలలన్నియుఉత్సవ సందర్భములో ఆకర్షణీయముగ అలంకరింపబడినవి.

కుస్తాపురం గ్రామంలో హరినామ సప్తాహము

కుస్తాపురం, సెప్టెం 18

నిజామాబాదు జిల్లా, ఆర్మూరు తాలూకాలోని కుస్తాపురం గ్రామమునందు గోదావరినది తటమునగల శ్రీ రామస్వామి దేవాలయములో, అతి పవిత్రమైన పౌర్ణిమి పదితాలమగుళాదపద శుద్ధ నవమి తేది 4-9-65నుండి బాదపద పౌర్ణిమ తేది 10-9-65 వరకు వారం రోజులు శ్రీ మద్భాగవత, అఖండ హరినామ కాళ సప్తాహము అతివైభవముగా జరిగినది. ఇట్టి శుభ సమయమున ప్రతిరోజు శ్రీ మద్భాగవత పారాయణము మరియు పురాణము. అఖండ హరినామ సంకీర్తనము. సంగీతభజన, శ్రీ రామేశ్వరునకు మహారుద్రాభిషేకము అలంకారపూజ. పేదసాదలకు అన్నదానము మొదలగు కార్యక్రమములు జరుపబడినవి. ఆఖరురోజున గోపాళకాలువ, శయ్యా హారతి, సప్తాహ సమాప్తి, జలక్రీడలు మరియుసుమారు బదువందల మందికి పైగా అన్నదానం జరుపబడినది. ఇట్టి సత్కార్యమునకు శ్రీ యం. కృష్ణశాస్త్రి కార్యకర్తగాను, శ్రీ బొర్ర కిష్టన్న, యం. వెంటరాజం అధ్యక్ష ఉపాధ్యక్షులుగాను, కె. హనుమాండ్లు కార్యదర్శిగాను, దేవాలయ కమిటీ సభ్యులయిన శ్రీ యం. సభారాం. డి. శర్మ పర్యవేక్షకులుగాను తగు శ్రద్ధతో కృషిచేసి కార్యక్రమములను దిగ్విజయపరచినారు. ఇట్టి భగవత్కార్యమును లోకకల్యాణార్థమై, భారత దేశపు శ్రేయోవాళనార్థమై కావింప బడినది

.....

జమ్మూ మీద విమాన దాడికి శత్రు విఫల యత్నం

జమ్మూ, సెప్టెం 18

జమ్మూ ప్రాంతంలో బాంబులు వేయుటకు పాకిస్తాన్ విమానాలు రెండుసార్లు విఫలయత్నంచేశాయి మన సైనికులు ఫిరంగి శాల్పులు, శత్రు విమానాలను తరిమి వేశాయి. పదకొండవ తేదీ సాయం కాలం ఒక పాకిస్తాన్ విమానం ఒక గ్రామం మీద బాంబులు వేసింది. కొన్ని రవాణా వాహనాలు, కొన్ని ఇండ్లు దెబ్బతిన్నాయి.

కలకత్తాలోని పాక్ కమిషన్ విసాఆఫీసు

కలకత్తా, సెప్టెంబరు 18

పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషన్ విసాఆఫీసును కలకత్తా పోలీసు గత రాత్రి సీల్ చేశారు. ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషన్ విసా ఆఫీసును పాక్ అధికారులు సీల్ చేయడము వల్ల కలకత్తా పోలీసు ఇట్టి చర్యను తీసుకున్నది.

—....

సిమెంటు కంట్రోళ్ల తొలగింపులో జాప్యం

కొత్తఢిల్లీ, సెప్టెంబరు 18

భారత-పాకిస్తాన్ పోరు దృష్ట్యా సిమెంటుమీద కంట్రోళ్ళ తొలగింపబడ లేదని నమ్మకముగా తెలియవస్తున్నది. భవిష్యత్ పరిణామాలనుబట్టి ప్రభుత్వం తీసికొనవలసిన చర్య ఆధారపడుతుంది.

నేడే చూడండి

గారి ప్రొడక్షన్స్ వారి:

ఆకాశరామన్న

కా: కాంతారావు, రాజశ్రీ, రాజనాల,

నూర్ మహల్ - అంబర్ పేట

అమర్ టాకీస్ - చిల్కలగూడ

ఆటలు: 4-00, 7-45.

2 వ వారం దిల్ ఖుష్-బోధన్

3 వ వారం

నరసింహ వాగార్జునసాగర్ | తీరందాజ్ కరీంనగర్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

53 వ (సోలో) రోజు

సాగర్ లో

ప్రత్యేక ఆటల వేళలు: ప్రతిరోజు 3 ఆటలు:

ఉదయం ఆట: 12-00

మ్యాట్నీ : 3-30

మొదటి ఆట: 6-45

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ ఆర్ట్సు:

* దేవత * (తెలుగు)

కా: ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ వాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి డూన్సి ది డాగ్, కంగర.

50 వ నడుస్తున్న రోజు

సాగర్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 12-00, 3-30, 6-45. —వాణి రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి

వేళల మార్పు గమనించండి:

ప్రతిరోజు 3 ఆటలు:

ఉదయం ఆట 10-30

మ్యాట్నీ ఆట 2-30

సాయంత్రం ఆట 6-30

గోకుల్ ఆర్ట్ థియేటర్స్:

విశాలహృదయాలు (తెలుగు)



కా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, వాగయ్య, హేమలత, రేలంగి, గిరిజ, నాగభూషణం, చలం, మాతనవటి చంద్రకళ.

నిర్మాత: డి. కృష్ణమూర్తి దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

సంగీతం: టి. వి. రాజు

దిల్ షాద్ హైదరాబాద్ | అంజలి సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 10-30, 2-30, 6-30.

మరియు శ్రీనివాస్—వరంగల్ | అశోక్—నిజామాబాద్

—ఇండియా రిలీజ్

6 వ సంయుక్త వారం

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పు గమనించగలరు.

అశోక్ లో

ప్రతిరోజు 3 ఆటలు:

1-30, 4-45, 8-00

అలంకార్ లో

ప్రతిరోజు 3 ఆటలు:

12-30, 3-30, 6-30

ఎ. జి. ఫిల్మ్స్:

మహాభారత్

(ఈస్ట్మన్ కలర్)

కా: ప్రదీప్ కుమార్, పద్మిని, దారాసింగ్, అభిరట్టాచార్య, మన్హర్ దేశాయ్, జీవన్.

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ

సంగీతం: చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 1-30, 4-45, 8-00

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 12-30, 3-30, 6-30

రీగల్ - వరంగల్

విజయా రిలీజ్

కమల్ - హైదరాబాద్

ప్రతిరోజు

1.00కు ఉ॥ ఆటలు:

రక్తతిలకం

(తెలుగు)

కా॥ సావిత్రి, శివాజీగణేశన్

9 వ సంయుక్త వారం

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పు గమనించగలరు.

1-30, 4-45, 8-00

ఎస్. ఎ. ముఖర్జీస్:

"లీడర్"

టెక్నికలర్, ఫిల్మాలయస్కోప్

కా: దిలీప్ కుమార్, వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతిలాల్

దర్శకత్వం: రామ్ కుమార్ | సంగీతం: నౌషాద్

నౌరంగ్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్

ఆటలు: 1-30, 4-45, 8-00

మరియు

నవీన్ గుల్బర్గా | హబీబ్ నాందేడ్ | విజయ్ లాతూర్

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

ప్రేక్షకులకు ఒక గమనిక: అభిమాన ప్రేక్షకుల సౌకర్యార్థం నేటినుండి రెండు థియేటర్లలోనూ ఆటలవేళలు దిగువవిధంగా మార్చబడినవి.
ప్రతిరోజు 3 ఆటలు: 12—30, 3-30, 6-30

శ్రీ విజయ మూవీస్
సంగ్రామ్ సినిమా
ఉస్మాన్ కలర్

తా: శివాజీగణేశన్, వి. సరోజాదేవి, జానకి.

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 12-30, 3-30, 6-30
మరియు
లక్ష్మీ- వరంగల్
—శ్రీ ఫిలిం రిలీజ్

16 వ సంయుక్త వారం

రాహత్ మహల్ -సుమీరాబాద్
ప్రతిరోజు 2 ఆటలు: 3-15, 6-30
—వాణి రిలీజ్

ప్రకటన

సమస్త జనులకు తెలియచేయడమేమనగా మాకు మాల్లయింటు, శ్రీ దండ మూడి లక్ష్మీనరసింహ్మారావు మరియు దండ మూడి బాలగంగాధరరావు (నివాసము పెనముచ్చు గ్రామం కృష్ణా జిల్లా) ప్రస్తుత నివాసము ఎల్లారెడ్డి గూడెము శా॥ పర్కి హైదరాబాద్ గారలు, శ్రీ రామలక్ష్మయ్య తండ్రి ముత్తయ్య నివాసము తురకయాముజాల, శా॥ పర్కి హైదరాబాద్ గారి వద్ద వారి పట్టాభూమి సర్వేనంబరు 417 విస్తీర్ణము 4 ఎకరాలు, 5 గుంటలలో నుండి 15 గుంటలు మాత్రము (మెరక) ఖుష్కి తురకయాముజాల గ్రామం శా॥ పర్కి హైదరాబాద్‌లో గలది కొనేందుకు పై పట్టెదారులతో ఒడంబడికపత్రము వ్రాయించుకొని వారికి అడ్వాన్సు డబ్బు ఇచ్చి ఖర్చా తీసుకొన్నారు. పై భూమిపై ఇతరులకేమైన హక్కులున్న వారి కాగితాలయుక్తం నేటినుండి రెండు వారములలోపుగ ఈ క్రింది విలాసమునకు విచ్చేసి సంప్రదించేది. పై గడువు దాటిన పిదప రిజిష్టరి చేయించుకోలేదు. తదుపరి ఎవరు ఏమి ఆక్షేపణ తెలిపిన చెల్లనేరదు.

ఇట్లు
బి. రాఘవేంద్రరావు
అడ్వొకేటు
15-8-587, (గల్ బల్ గూడ)
గౌలిగూడచమన్,
హైదరాబాద్ - అం. ప్ర.
తేది: 18-9-1965.

ప్రకటన

సమస్త జనులకు తెలియజేయడమేమనగా మాకు మాల్లయింటు శ్రీ దండ మూడి లక్ష్మీనరసింహ్మారావు మరియు దండ మూడి బాలగంగాధరరావు (నివాసము పెనముచ్చు గ్రామము కృష్ణా జిల్లా) ప్రస్తుత నివాసము ఎల్లారెడ్డి గూడెము శా॥ పర్కి హైదరాబాద్ గారలు, శ్రీ కె.యాదగిరిరావు మరియు శ్రీ నివాసరావు, తిర్మల్ రావు, రామచెందర్ రావు, గోపాల్ రావు, మురళీధర్ రావు మైనర్లు గార్డియన్ వారల తల్లి అనంతమ్మ, భర్త కీ॥శే॥ రామచంద్రరావు నివాసము తురక యాముజాల, శా॥ పర్కి హైదరాబాద్ గారలవద్ద వారి పట్టా భూమి సర్వేనంబరు 412 విస్తీర్ణము 19 ఎకరాల 25గుంటలలో నుండి 8 (ఎనిమిది) ఎకరాలు మాత్రం (మెరక) ఖుష్కి తురక యాముజాల గ్రామం శా॥ పర్కి హైదరాబాద్‌లో గలది కొనేందుకు పై పట్టాదారులతో ఒడంబడిక పత్రము వ్రాయించుకొని వారికి అడ్వాన్సు డబ్బుయిచ్చి ఖర్చా తీసుకున్నారు. పై భూమిపై ఇతరులకేమైన హక్కులున్న వారి కాగితాలయుక్తం నేటినుండి రెండు వారములలోపుగా యీ క్రింది విలాసమునకు విచ్చేసి సంప్రదించేది. పై గడువుదాటిన పిదప రిజిష్టరి చేయించుకోలేదు. తదుపరి ఎవరు ఏమి ఆక్షేపణ తెల్పిన చెల్లనేరదు.

ఇట్లు,
బి. రాఘవేంద్రరావు
అడ్వొకేట్
15-8-587 గౌలిగూడ చమన్
హైదరాబాద్.
తేది: 18-9-65

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పు గమనించగలరు.
ప్రతిరోజు 3 ఆటలు:
12-30, 3-30, 6-30

పీపుల్ పిక్చర్స్ వారి:
ది అడ్వంచర్స్ ఆఫ్ రాబిన్‌హుడ్
అండ్ బండిట్స్
(ఈస్ట్‌మన్ కలర్) (హిందీ)
తా: ప్రశాంత్, ప్రవీణ్‌చౌధరి, నీలోఫర్, భగవాన్.
దర్శకత్వం: వి. కె. పటేల్
సంగీతం: జి. ఎస్. కోహ్లి

బసంత్ హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్ | ఆషా బాలబండ, హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 12-30, 3 30, 6-30
ఆషా లో
స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.
-ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Edited Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications (L. t. d.) olkonda Printing Press. yderabad (A. P.)

దక్షిణభారత ప్రాంతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్

కాసిమ్, షౌకతుల అద్భుత ప్రతిభ

తిరుచెంగోడు, సెప్టెం 18

ఇక్కడ సమాప్తమైన దక్షిణ భారత ప్రాంతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మీర్ కాసిమ్‌అలీ, షౌకత్ హయాత్ ఖాన్‌లు అత్యద్భుత పాటవాన్ని ప్రదర్శించారు. వీరుభయ లూ చెరిమూడు టైటిళ్లు సాధించారు. వివిధ ఫయినల్స్ పోటీ ఫలితాలు ఈవిధంగా వున్నాయి:-

పురుషుల సింగిల్స్:-మీర్ కాసిమ్ అలీ (ఇండియా జూనియర్ నెం-1) షౌకత్ హయాత్‌ఖాన్‌ను 21-9,21-18, 21-12స్కోరుతో ఓడించాడు.

పురుషుల డబుల్స్:-మీర్ కాసిమ్ అలీ, షౌకత్ హయాత్‌ఖాన్‌ల జంట మహమ్మద్ అజమ్, పి. అరవిందన్‌ల జంటపై విజయం సాధించింది. స్కోరు:- 21-19, 21-17, 21-17.

జూనియర్ సింగిల్స్:- షౌకత్ హయాత్‌ఖాన్ మీర్ కాసిమ్ అలీని ఓడించాడు. స్కోరు: 21-17, 21-19, 24-22.

జూనియర్ డబుల్స్:- షౌకత్ హయాత్, కాసిమ్‌అలీలు ఆర్. గోపాలన్ నాయర్, కుమారి ఆర్. శారదాదేవిలను ఓడించారు. స్కోరు: 21-12, 21-8, 21-17.

మండల క్రికెట్ టోర్నమెంటు

సన్ సర్వీసెస్ గెలుపు

హైదరాబాద్, సెప్టెం 18

ఇక్కడ జింఖానా మైదానములో జరిగిన మండల క్రికెట్ టోర్నమెంటు సెమీఫయినల్ మ్యాచ్‌లో స్టేషన్ సర్వీసెస్ జట్టు సికింద్రాబాదు ఎలెవన్‌పై అయిదు వికెట్ల ఆధిక్యముతో విజయము పొందింది. తుది స్కోరు వివరాలు ఈవిధంగా వున్నాయి:-

సికింద్రాబాదు ఎలెవన్:- మొదటి ఇన్నింగ్స్: 176, రెండవ ఇన్నింగ్స్: 148; స్టేషన్ సర్వీసెస్:- మొదటి ఇన్నింగ్సు: 181, రెండవ ఇన్నింగ్స్: (అయిదు వికెట్లకు) 148.

ఆర్టిలరీకి లీగ్ బిరుదం

ఇక్కడ గోపామహల్ పోలీసు స్టేడియంలో జరిగిన "బి" డివిజను ఫుట్‌బాల్ లీగ్ ఛాంపియన్‌షిప్స్ కడపటి పోటీలో గోల్కొండ ఆర్టిలరీ జట్టు ఇ. ఎం. ఇ. వర్క్‌షాప్స్ జట్టును 6-1స్కోరుతో ఓడించి కొత్తగా ఈఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది.

"సి"డివిజను ఫుట్‌బాల్ లీగ్

జింఖానా మైదానంలో జరిగిన "సి" డివిజను ఫుట్‌బాల్ లీగ్ మ్యాచ్‌లో బొలారము స్పోర్టింగ్ జట్టు సికింద్రాబాదు బ్లూస్ (జూనియర్స్) జట్టును ఒకేఒక్క గోల్‌తో ఓడించి పూర్తి పాయింట్లు సంపాదించుకున్నది. బొలారం జట్టుకు విజయాన్ని చేకూర్చిన గోల్ ఆట పూర్వార్థంలో లెఫ్టువింగ్ రామచందర్ ద్వారా లభించింది.

జాతీయ జూ॥ ఫుటుబాల్ ఛాంపియన్‌షిప్

కటక్, సెప్టెం 18

ఇక్కడ జరిగిన జాతీయజూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంటు కడపటి పోటీలో ఢిల్లీ జట్టు విజయము పొందినా॥ బి. సి. రాయ్ స్మారక కప్పును కైవసం చేసుకున్నది.

ఆంధ్ర జట్టు హైట్‌హాఫ్ ఆడుతున్న జంటి స్వయతం గోల్‌లో ప్రవేశించినందువా, మళ్ళీ ఉభయ పక్షాలు గోల్ చేయలేకపోయినందువా, ఇదే మ్యాచ్ జయాపజయాలను తేల్చివేసింది.

ఐ. ఎఫ్. ఏ. షీల్డు ఫుటుబాల్ టోర్నమెంటు

కలకత్తా, సెప్టెం 18

ఇక్కడ జరుగుతున్న ఐ. ఎఫ్. ఏ. షీల్డు ఫుట్‌బాల్ టోర్నమెంటులో హైదరాబాదు ఎలెవన్ జట్టు క్వార్టర్ ఫయినల్ దశకు చేరుకున్నది. తూర్పు రైల్వే జట్టు కూడా ఈ ఘట్టములోకి ప్రవేశించింది.

హైదరాబాదు జట్టు మఫత్‌లాల్ మిల్స్ (బొంబాయి) జట్టును ఓడించగా రైల్వేజట్టు జార్జి టెలిగ్రాఫు జట్టును ఓడించింది. ఈ ఉభయజట్లు 2-0 స్కోరుతోనే విజయం పొందాయి.

శిక్షణశిబిరం రద్దు

బెంగుళూరు, సెప్టెంబరు 18

విదేశ పర్యటన జరుపనున్న భారత హాకీ జట్టుకు తర్ఫీదు ఇచ్చే నిమిత్తము పాటియాలాలో నిర్వహించవలసి ఉన్న శిక్షణ శిబిరాన్ని ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా రద్దుపరచినట్లు భారత హాకీ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. సేట్ వెల్లడించారు. భారత హాకీ జట్టు పర్యటన కార్యక్రమము కూడా రద్దయినది.

ప్రసాదు క్రికెటుటోర్నమెంటు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఇక్కడ ఈనెల 17వ తేదీన ప్రారంభము కావలసి ఉన్న అఖిల భారత రాజేంద్ర ప్రసాద్ స్మారక ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంటును ప్రస్తుత క్లిష్టపరిస్థితి దృష్ట్యా వాయిదా వేసినట్లు ఈటోర్నమెంటు కార్యదర్శి శ్రీ లాలాఅమర్‌నాథ్ తెలియజేశారు.

కృష్ణన్ సారథ్యం

టోక్యో, సెప్టెంబర్ 18

ఇక్కడ అక్టోబరు 1, 2, 3వ తేదీలలో ఇండియా, జపాన్ జట్లకు మధ్య జరుగనున్న డేవిస్‌కప్ తూర్పు మండల కడపటి పోటీలలో పాల్గొనే భారత జట్టుకు ఇండియా నెం. 1 ఆటగాడు ఆర్. కృష్ణన్ సారథ్యం వహించనున్నట్లు జపాన్ టెన్నిస్ సంఘము తెలియజేసింది. దీనిలో గెలుపొందే జట్టు స్పెయిన్ జట్టుతో పోటీపడ్తుంది. దీని మధ్యలోనాలో జరిగిన అంతర మండల ఫయినల్‌లో అమెరికాజట్టును 4-1 స్కోరుతో ఓడించడము జరిగింది.

పౌర రక్షణలో విమాన దాడులలో మరణించిన వారికి పంజాబు సహాయం

గురుదాస్పూర్, సెప్టెంబరు 18

పౌర రక్షణ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే, వారి కుటుంబాలకు ప్రత్యేకం ఉదారంగా నష్టపరిహారాన్ని ఇస్తుందని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ ప్రకటించారు.

ముఖ్యమంత్రి పరిహారపు ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన తర్వాత, ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ విమానదాడులలో కుటుంబ పోషకులు మరణిస్తే, అట్టి కుటుంబాలకు కూడా నష్టపరిహారం ఇస్తామని చెప్పారు.

దేరా బాబాబావన్ మరియు న్నియుద్ధ రంగాలను చూచివచ్చారు. అచ్చట ప్రజలు మన సైనికులకు ఉత్సాహంగా తోడ్పడుతున్నారని చెప్పారు.

లూసియానా రాజధాని నగరంలో విషవాయు వ్యాప్తి

బాటన్‌రోగ్ (లూసియానా), సెప్టెం 18

పెనుతుఫానుకు గురైన లూసియానాలో 41,000 మందిని చంపటానికి తగినంత విషవాయువు ఒక్క రాత్రిలో తయారైంది.

న్యు ఆర్లియన్సు నగరానికి 85 మైళ్ళ దూరంలో ఉన్న బాటన్‌రోగ్ రాజధాని నగరంలో నిల్వచేసిన ఆరు వందల టన్నుల క్లోరిన్ ద్రవం మినిసిపిలో తుఫాను రేగినపుడు కనుపించకుండాపోయింది. దీనివల్లనే ఆ విషవాయువు పుట్టి చెలుకుబాట్లారు.

అమెరికా అధ్యక్షులు జాన్సన్ సహాయాన్ని అందచేయమని అధికారులకు ఆజ్ఞలు పంపారు.

పాకిస్తాన్ విధానాలు ప్రపంచ ముస్లింలందరకూ హానికరం

కేంద్రమంత్రి హుమాయూన్ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 18

పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానం, భారత దేశంలోని బదులోట్ల ముస్లిం లకేకాక ప్రపంచంలోని ముస్లిం అందరకూ హానికరమని రసాయనాలు, ఆరోగ్యశాఖామంత్రి హుమాయూన్ కబీర్ అన్నారు.

ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుండి ప్రసంగిస్తూ హుమాయూన్ కబీర్ పశ్చిమ బెంగాల్ ప్రజలపట్ల తన ప్రేమను ఒలకబోస్తున్నారో, ఆ ప్రజలపే పాకిస్తాన్ ఇక్కట్టులపాలు చేస్తున్నదని వివరించారు. తూర్పు పాకిస్తాన్‌లోని ముస్లిం స్వాతంత్ర్య యోధుల యెడల పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానంచూస్తే దాని స్వభావం అవగతమవుతుందన్నారు.

పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజలను రెచ్చగొడుతున్నట్లే. పాకిస్తాన్‌లోని బెలూచి తూర్పు బెంగాలు ప్రజలను స్వయం నిర్ణయ హక్కును అనులు జరుపమని భారత దేశం రెచ్చగొడితే పాకిస్తాన్ పని ఏమవుతుంది అని వీరు ప్రశ్నించారు.

జామ్‌నగరంమీద విమానదాడి

అహ్మదాబాద్, సెప్టెం 18

నిన్నరాత్రి 8-30 9-45 గంటల మధ్య పాకిస్తాన్ విమానాలు జామ్‌నగర్ మీద దాడిచేసి బాంబులు వేసినట్లు అధికారవర్గాలవారు ప్రకటించారు. విమానాశ్రయం దగ్గరలో నున్న పాక ఒకటి కాలిపోయింది. మరెట్టి ప్రమాదము కలుగలేదు.

వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం

ప్రధాన కార్యదర్శిగా శ్రీ మీనాక్షి సుందరం

హైదరాబాద్, సెప్టెం 18

భారతీయ పత్రికా రచయితల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ యల్. మీనాక్షి సుందరంను ప్రెసిడెంటు శ్రీ ఎ. సి. రెడ్డి కామినేటు చేశారు.

ఈ క్రింద పేర్కొన్నవారు కార్యనిర్వాహక సంఘంలో ఉన్నారు. చంద్రశేఖరం, యం. యస్ శర్మ ఉపాధ్యక్షులు, ప్రపుల్ల రక్షన్ గంగూలీ మాధవ్ కురుపీ, ప్రేమనాథ్ చతుర్వేది, యస్. కె. స్వామి కార్యదర్శులు, శ్రీ కేదార్ ఘోష్ కోశాధికారి, వి. జాగేశ్వరరావు, వి. హనుమంతరావు, ఆర్. శ్యామన్న, యస్. వి. శోత్రి, రాజన్, లహరీఅలీ సిద్దిక్, ఉపేంద్ర పాణిపాయ్, బాబూ భాయ్, యస్. సోని, శంకర్‌ప్రసాద్, వి. జయచతుర్వేది లలిత్ మోహన్ సెన్‌గుప్తా, మణిమోహన్ బోస్ సభ్యులు

హాజరగుటకు ప్రకటన

యాదగిరి మున్సిఫ్ కోర్టులో
మిస్ కేసియస్: కేసు నెం. 81/2/1964

యాదగిరి మున్సిఫ్: శ్రీ ఎస్. ఎమ్. బ్యాగ్డి బి. కామ్. ఎల్. ఎల్. బి. సమక్షంలో

కృష్ణాబాయ్/భర్త: ధోండిరామ్ జిధాలె, హిందు మహేశ్వరి, మార్వాడి, వయస్సు సుమారు 30 సం. గృహకృత్యములు చేయుచున్నది. నివాసం: 242, సదాశివ్ పేట, పూనా-2 డిస్ట్రిక్టు పూనా (మహారాష్ట్ర స్టేట్)

దరఖాస్తు దారురాలు (వాది)

మరియు

1. కృష్ణవేణమ్మ భర్త: బి. శ్రీనివాసాచారి, కులం: బ్రాహ్మణ, వయస్సు 50 సంవత్సరాలు, నివాసం: యాద్గిర్, తాలూకా, యాద్గిర్ జిల్లా గుల్బర్గా.
2. తిరప్ప: తండ్రి.....కండ్‌కూర్, హిందు, వయస్సు 45 సంవత్సరములు నివాసం: యాద్గిర్, తాలూకా యాద్గిర్, జిల్లా గుల్బర్గా.

మధ్యన డిఫెండెంట్స్ (ప్రతివాదులు)

కేసు స్వరూపం: గుల్బర్గా సబ్ జడ్జికోర్టుయొక్క సూట్ నెం. 123/1/62 తిరిగి విచారణకై దరఖాస్తు యు/ఓ. 9 ఆర్. 9 సిపిసి.

మొదటి ప్రతివాది కృష్ణవేణమ్మకు,

విచారణకై గుల్బర్గా సబార్డినేటు జడ్జికే మైసూరు సివిల్ కోర్టు 1964 చట్టం ప్రకారం పైన పేర్కొన్నట్టి కేసు యీ కోర్టుకు మార్చబడి నీవు హాజరగుటకుగాను నీకు జారీచేసిన నోటీసులు సరైన అడ్రసు లేకుండున నీకు ముట్టకుండా వాపసువచ్చి యున్నవి. కావున యీ ప్రకటన ప్రకారం 22-9-1965 ఉ॥ 11-0 గంటలకు నీవు స్వయంగా కాని లేదా నీ సూచనల ప్రకారం వకీల్ ద్వారాకాని హాజరుకావలెను. లేనియెడల కోర్టు న్యాయప్రకారం వడువగలదు.

ఈ ప్రకటన వాదే ప్రాలు మరియు సీలుతో 11-8-1965న జారీచేయబడియున్నది.

బై ఆర్డర్
మార్తాండరావు హెడ్ మున్షి,
ఎమ్. ఎమ్. కోర్టు, యాద్గిర్.

వియత్నాంకు ఇరవైవేల సైనికులఆశ్వికదళం

క్వినాన్ (దక్షిణవియత్నాం), సెప్టెం 18

అమెరికా, దక్షిణ వియత్నాంకు పంపుతున్న 20,000 ఆశ్విక దళానికి చెందిన సైనికులు జట్లు జట్లుగా వస్తున్నారు. నేటి ఉదయం తొలి జట్లు ఇర్పుటకు చేరుకొన్నది. ఇంత మంది సైనికులు ఒకేసారి వియత్నాంలో ముందెన్నడూ దిగలేదని పరిశీలకులంటున్నారు.

హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయం

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, ముకరంజాహిరోడ్, హైదరాబాద్

చిట్ టెండర్ నోటీస్ నె-2 ఫారం

విషయం:- హైదరాబాద్, మహబూబ్‌గంజ్ 2వ ఫేస్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 9 పాపులు మరియు 12 ఫ్లాట్స్ (8 అంతస్తులలో ప్రతి దానిలో 4 ఫ్లాట్స్) కలిగిన 4 అంతస్తుల భవన నిర్మాణం.

పైన పేర్కొన్నవిధి ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి హౌసింగ్ ఇంజనీర్ ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, ముకరంజాహిరోడ్, హైదరాబాద్‌చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. పనియొక్క ఖరీదు రు. 1,86,953-00, చెల్లించవలసిన ధరావతు పైకం రు. 8,425-00, గుర్తించిన తేదీనుండి ఒక సంవత్సరంలోపు పనిపూర్తి చేయవలెను. కంట్రాక్టు నె-2 ఫారం పై వుండవలెను.

1. టెండర్ ఫారముల అమ్మకమునకు (ఖరీదుతో) దరఖాస్తులు 14-10-65 వరకు తీసుకోబడును.
2. ప్రతి టెండర్ ఫారం ఖరీదు రు. 15-31 (సేల్స్‌టాక్స్‌తో సహా)
3. టెండర్ డాక్యుమెంట్లు 15-10-65 నుండి 18-10-65 వరకు ఆఫీసు వేళలలో యివ్వబడును.
4. టెండర్లు హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయంలో దిగువ సంతకం చేసిన వారిచే 20-10-65 మధ్యాహ్నం 3-0 గం. వరకు తీసుకొని అదేరోజు సా॥ 3-30కు తెరువబడును.
5. ప్లాన్లు, డిజైనులు, స్పెసిఫికేషన్స్, షెడ్యూల్స్, పనిరోజులలో ఆఫీసు వేళలలో హౌసింగ్ ఇంజనీర్ కార్యాలయంలో చూడవచ్చును.
6. ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపగలిగే కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండర్ చేయుటకు అర్హులు. టెండర్లు ఆమోదించుటకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు అధారిటీ కాంపిటెంట్ స్వీకరించిన టెండర్లన్నిటిని ఏ కారణము చూపక ఏ టెండరయిన నిరాకరించుటకు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు హక్కుకలిగి యున్నది.

హౌసింగ్ బోర్డులో రిజిష్టర్ కానట్టి కంట్రాక్టర్లు ఈ పనికి టెండర్ చేయదలచినవారు టెండర్ ఫారములకొరకు దరఖాస్తుచేయు సమయములోని మామూలు పద్ధతుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డులో కంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు అందచేయవలెను.

(మహమ్మద్ ఉస్మాన్)
హౌసింగ్ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, హైదరాబాద్ (అం-ప్ర)

నేడే చూడండి!
ప్రేక్షకులు ఆటల వేళలలోని మార్పులు గమనించగలరు.

దీపక్	సటరాజ్
ప్రతిరోజు 3 ఆటలు	ప్రతిరోజు 3 ఆటలు
మ్యాట్నీ ఆట 10-30	మాట్నీ ఆట 1-00
సా॥ ఆట 2-30	సా॥ ఆట 4-30
రాత్రి ఆట 6-30	రాత్రి ఆట 8-00

మనుషులు మమతలు
(A)

దీపక్: హైదరాబాద్ | సటరాజ్: సికింద్రాబాద్

దీపక్	సటరాజ్
మ్యాట్నీ ఆట 10-30	మ్యాట్నీ ఆట 1-00
సాయంత్రం ఆట 2-30	సాయంత్రంఆట 4-30
రాత్రి ఆట 6-30	రాత్రి ఆట 8-00

మరియు రామా-వరంగల్ పిక్చర్‌ప్యాలెస్-నిజామాబాద్

13వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు
తా. ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, కాంచన.

ప్రభాత్-హైదరాబాద్
ఆటలు: 11-30, 3-15, 6-45
ప్యారడైజ్-సికింద్రాబాద్
ఆటలు: 12-45, 4-15, 8-00

రెండు థియేటర్లలో "పాకిస్తాన్ దురాక్రమణ"యొక్క తాజా వార్తా చిత్రం చూపించబడుచున్నది.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ సుందర్ జమ్మంతోట్టు